
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..


సంపుటి : 01 సంచిక : 89 హైదరాబాద్ గురువారం 23 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04






# కేసీఆర్ v/s రేవంత్

## 20 అంటున్న కేసీఆర్
## 80 అంటున్న రేవంత్



తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఆఖరి ఘట్టానికి మరో 8 రోజులు మిగిలి ఉన్నాయి.. దానికి తగ్గట్టుగానే గులాబీ దళపతి, సీఎం కేసీఆర్ ప్రచార పర్వంలో జోరు పెంచారు. అనుకున్నట్టుగానే ప్రతీ రోజూ 4 నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. తమ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. విపక్షాలపై విరుచుకుపడుతున్నారు సీఎం కేసీఆర్. ఇవాళ, బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు, కొడంగల్, మహబూబ్ నగర్, పరిగి నియోజకవర్గాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని ప్రసంగించారు సీఎం కేసీఆర్. తెలంగాణ ఎన్నికల ప్రచారం హిట్ పెరుగుతోంది. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య పరస్పర సవాళ్లు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల ప్రచారంలో పెద్దగా రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించడానికి ఇష్టపడని కేసీఆర్ ఇటీవలి కాలంలో ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారు. నేరుగా పేరు పెట్టి మండిపడుతున్నారు. తాజాగా కొడంగల్ బహిరంగసభలో ఆయన చేసిన రేవంత్ పై విరుచుకుపడ్డారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై సీఎం కేసీఆర్ కొడంగల్ లో కీలక వ్యాఖ్యలు చేశారు.కొడంగల్ లో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడని కాంగ్రెస్ నేతలే చెప్పారన్నారు. ఎమ్మెల్యేలను కొనేందుకు పోయి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయాడన్నారు. చిప్పకూడు తిన్నా.. రేవంత్ రెడ్డికి సిగ్గు రాలేదన్నారు. కాంగ్రెస్ లో సీఎం పదవి కోసం 15 మంది పోటీ పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి 20 సీట్లు రావన్నారు. రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారుడన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అవతారని ప్రచారం చేస్తున్నారని.. కానీ అదంతా ఫేక్ అన్నారు. ఆ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. బుధవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. పదవి పోతుందన్న భయంతో కేసీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు 20 సీట్లు కూడా రావని అంటున్నాడని.. నిజామాబాద్ రూరల్ గడ్డ మీది నుంచి సూటిగా సవాల్ చేస్తున్నా.. గుర్తుపెట్టుకో బిడ్డా.. కాంగ్రెస్‌కు 80 సీట్ల కంటే ఎక్కువే రాబోతున్నాయి. డిసెంబర్ 3వ తేదీన లెక్కపెట్టుకోవాలని ఛాలెంజ్ చేశారు. వితను ఓడిరచినప్పటి నుంచి కేసీఆర్ నిజామాబాద్ జిల్లాపై కక్ష పెంచుకున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ ప్రాంతంలోని ఎర్రజొన్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయలేదని, షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించలేదని, పసుపు రైతులను

మిగతా 2లో..



## కొడంగల్ 100 శాతం అభివృద్ధి చేస్తా

- రేవంత్ రెడ్డి టిక్కెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్పారన్న కేసీఆర్
- రేవంత్ రెడ్డి అరాచకాలు అన్నీ ఇన్నీ కావని విమర్శలు
- కాంగ్రెస్‌లో పదిహేనుమంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారన్న కేసీఆర్

2లో..

## ఎక్కువ నియోజకవర్గాల్లో తిరగలేకపోతున్నాను

బీజేపీ, జనసేన పరస్పరం సహకారంతో ముందుకు సాగాలని సూచన
బీజేపీ అభ్యర్థులకు జనసేన శ్రేణులు, జనసేన అభ్యర్థులకు బీజేపీ మద్దతుగా నిలబడాలని పవన్ కల్యాణ్ పిలుపు

2లో..





2లో..

## కేసీఆర్ రాసిపెట్టుకో

కాంగ్రెస్ కు 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదు

కేటీఆర్ ఫోన్ కాల్ ఆడియోను

## షేర్ చేసిన కాంగ్రెస్!

సిరిసిల్లలో కేటీఆర్‌కు ఓటమి భయమని వ్యాఖ్య

- బీఆర్ఎస్ సొంత కేడర్ ప్రచారానికి జంకుతోందంటూ ఎద్దేవా
- ప్రచారం కోసం కేడర్‌నే బతిమాలుకునే దుస్థితిలో బీఆర్ఎస్ అంటూ కామెంట్

2లో..





2లో..

## తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావాలి

బీఎస్పీ అధినేత్రి మాయావతి


అక్బరుద్దీన్ పై

## కేసు నమోదు

- కేసు నమోదు చేసిన సంతోష్ నగర్ పోలీసులు
- ఐపీసీ 353 సహా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు
- నిన్న రాత్రి ప్రచార సమయం ముగిసిందన్న పోలీసు అధికారిపై అక్బరుద్దీన్ చిందులు

2లో..





## క్యా సీన్ హై

బీఆర్ఎస్ ఆఫీసులో ఓట్లు అడిగిన సురేఖ

- ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర ఘటన
- బీఆర్ఎస్ ఆఫీస్‌లోకి కాంగ్రెస్ అభ్యర్థి
- గులాబీ నేతలను ఓట్లు అడిగిన కొండా సురేఖ

తెలంగాణ వీణ, వరంగల్ : ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాష్ట్రంలో ప్రధాన పార్టీల నేతలు ప్రచారం ముమ్మరం చేశారు. ఒక్కొక్కరూ ఒక్కో తీరుగా ఓటర్లను ఆకర్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు నాయకులు పొరపాటున పాత పార్టీ పేరును, నేతలకు జై కొడుతూ నాలుక్కరుచుకుంటున్న ఘటనలు ఉన్నాయి. అయితే తెలంగాణలో ప్రత్యేకత

మిగతా 2లో..



# కేసీఆర్ v/s రేవంత్

మొదటిపేజీ తరువాయి..

పట్టించుకోలేదని విమర్శించారు. పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఎన్నికలు రాగానే కేసీఆర్ బక్క పలుచని వ్యక్తి అంటూ ప్రచారం చేస్తున్నాడని వందల కోట్లు, వేల ఎకరాలు దోచుకునేటప్పుడు కేసీఆర్, కేటీఆర్‌లు పోటీ పడతారని ప్రజలకు సేవా చేయాలన్నప్పుడు మాత్రం కేసీఆర్ బక్క పలుచని వాడు, కేటీఆర్ తిరుగుబోతు అవుతున్నాడని విమర్శించారు.కేసీఆర్ ఇందిరమ్మ రాజ్యంపై మాట్లాడుతున్నాడని.. బరాబర్ ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామన్నారు. మేము కట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూపించి కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని.. కేసీఆర్ మేడిగడ్డను చూపించి ఓట్లు అడగాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ మూతి మీదున్న మీసాలున్న మొనగాడివే అయితే ఈ ఛాలెంజ్‌కు అంగీకరించాలన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యారెంటీలతో పాటు పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ ఉంటే 2 వేలే పింఛన్ ఇస్తారని అదే కేసీఆర్‌ను బొంద పెడితే ఇందిరమ్మ రాజ్యంలో 4 వేల పింఛన్ ఇస్తామన్నారు.

# క్యా సీన్ హై

మొదటిపేజీ తరవాయి..

ఉన్న వారిలో కొండా సురేఖ దంపతులు ఉంటారు. ప్రత్యర్థి పార్టీ మద్దతుదారులను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేయడానికి బదులుగా.. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీకే వెళ్లి కాంగ్రెస్ కు ఓట్లు వేయాలని కొండా సురేఖ కోరారు. కొండా సురేఖ వైఎస్సార్ హయాంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, బధిరుల సంక్షేమ మంత్రిగా సేవలు అందించారు. తాజాగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండా సురేఖ ఎన్నికల బరిలో నిలిచారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి కాంగ్రెస్‌కు ఓటు వెయ్యండి అంటూ ఆమె ఓట్లు అడిగారు. ఈ విషయం వరంగల్ వ్యాప్తంగా వైరల్ గా మారింది. డేరింగ్ అండ్ డాషింగ్ లేడీ కనుక అధికార పార్టీ ఆఫీసుకు వెళ్లి మరీ ఓట్లు అడిగినా.. నవ్వుతూనే బటయకు వచ్చారని స్థానికులు చెబుతున్నారు. ర్యాగింగ్ లెవల్ 100 శాతం అంటూ కాంగ్రెస్ ఫర్ తెలంగాణ తమ ట్విట్టర్ (ఎక్స్)లో వీడియో పోస్ట్ చేసింది. ఇక అది మొదలు కొండా సురేఖ టీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ కు అడిగిన ఓట్ల వీడియో వైరల్ అవుతోంది. ఇంకా నయం వరంగల్ ఈస్ట్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఓటు అడగలేదు కదా అంటూ నెటిజన్లు ఫన్నీగా స్పందిస్తున్నారు.కొండా సురేఖ 1995లో మండల పరిషత్ కు ఎన్నికైనారు. 1996లో ఆమె ఏపీ పి.సి.సి సభ్యురాలిగా నియమితులయ్యారు. 1999 లో శాయంపేట శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. 1999 లో ఆమె కాంగ్రెస్ లెసిస్లేచర్ పార్టీ కోశాధికారిగానూ, మహిళ, శిశు సంక్షేమశాఖ సభ్యురాలిగానూ, ఆరోగ్య, ప్రాథమిక విద్య కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. 2000లో ఏఐసీసీ సభ్యురాలయ్యారు. 2004లో శాయంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యారు.. 2005లో ఆమె మ్యునిసిపల్ కార్పొరేషన్ కు ఎక్స్ అఫీసియో సభ్యురాలిగా ఉన్నారు. 2009లో పరకాల శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. వైఎస్సార్ మరణం, ఆపై ఆయన కుమారుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వనందున కాంగ్రెస్ కు రాజీనామా చేసారు. జూలై 4 2011 న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసారు. అనంతరం వైసీపీలో చేరి ఉప ఎన్నికలలో పరకాల నుంచి పోటీ చేశారు. వైసీపీకి రాజీనామా చేసి 2013లో టీఆర్ఎస్ లో చేరిన కొండా సురేఖ వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2018లో మళ్ళీ కాంగ్రెస్ గూటికి వచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తూర్పు వరంగల్ అభ్యర్థిగా కాంగ్రెస్ ఛాన్స్ ఇచ్చింది. సంగారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారు. రద్దీగా ఉండే జంక్షన్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఇది తెలంగాణలో కాంగ్రెస్ క్యాడర్ అంకితభావం అంటూ కాంగ్రెస్ ఫర్ తెలంగాణ ఎక్స్ ఖాతాలో వీడియో షేర్ చేసింది.

# తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావాలి

తెలంగాణ వీణ, సూర్యాపేట : దేశంలో ఆధిపత్య పార్టీలతో ఒంటరిగా పోటీ చేస్తున్న పార్టీ బీఎస్పీ అని ఆ పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. బుధవారం ఆమె సూర్యాపేటలో ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగించారు. జాతీయ పార్టీలైన బీజేపి, కాంగ్రెస్ పార్టీలతో ఒంటరిగా పోరాడుతుంది. తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావాలి. కాంగ్రెస్, బీజేపి, బీఆర్ఎస్ అన్నీ దోపిడీ పార్టీలు. బీఎస్పీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తాం. బహుజన మహనీయుల స్ఫూర్తితో అధికారంలోకి రావాలి. బహుజనుల రాజకీయంగా ఒక్కటై ఆధిపత్య పార్టీలను ఓడిరచాలి. తెలంగాణలో బీఎస్పీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.

# ఎక్కువ నియోజకవర్గాల్లో తిరగలేకపోతున్నాను

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తాను సమయాభావం వల్ల ఎక్కువ నియోజకవర్గాలు తిరగలేకపోతున్నానని, అయితే బీజేపీ, జనసేన పరస్పరం సహకారంతో ముందుకు సాగాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. హన్మకొండలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమయాభావం వల్ల తాను ఎక్కువ నియోజకవర్గాల్లో పర్యటించలేని పరిస్థితి నెలకొందన్నారు. అయితే ఆయా నియోజకవర్గాల్లో ఎక్కడైతే బీజేపీ అభ్యర్థులు ఉన్నారో అక్కడ జనసేన శ్రేణులు, అలాగే జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట బీజేపీ శ్రేణులు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. కాగా పవన్ కల్యాణ్ రేపు కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాక నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించనున్నారు.



# కొడంగల్ 100 శాతం అభివృద్ధి చేస్తా





తెలంగాణ వీణ, మహబూబ్ నగర్ :కొడంగల్ నియోజక వర్గం కోస్గి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యులు కేశవరావు, కోస్గి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే ఆగం చేసే వారు వస్తారని ఆరోపించారు. ప్రజల మధ్యన ఉండే వారికి ఓటు వేస్తే కొడంగల్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పార్టీల దృక్పథాన్ని చూడాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.15 సంవత్సరాలు పోరాడి టీఆర్ఎస్ తెలంగాణ సాధించిందని సీఎం కేసీఆర్ అన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఒకప్పుడు కొడంగలం వర్షం మీద ఆధారపడి ఉండేది.. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లేవన్నారు. మరోవైపు.. రెండు వేల పెన్షన్ ను ఐదు వేలు చేస్తామన్నారు. అంతేకాకుండా.. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని తెలిపారు. కాగా.. రైతుబంధు పుట్టించిందే కేసీఆర్, బీఆర్ఎస్ అని అన్నారు. రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలను ఇస్తున్నామని తెలిపారు. మరోవైపు.. రైతు బందుకు డబ్బులు ఇచ్చి కేసీఆర్ దుబారా చేస్తున్నాడు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నాడు. 24 గంటల కరెంట్ వేస్ట్.. మూడు గంటల కరెంట్ చాలు అని.. రైతు 10 ఊఖ మోటార్ పెట్టుకోవాలి అని రేవంత్ రెడ్డి అంటున్నాడని చెప్పుకొచ్చారు. 10 ఊఖ మోటార్ లు పెట్టాలి అంటే 50 వేల కోట్లు కావాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.రేవంత్ పెద్ద భుకాబ్జాదారుడు అని కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి తీసేస్తాము అంటున్నారని.. భూమాత అని పేరు పెడతాము అంటున్నారని తెలిపారు. ధరణి తీసేస్తే రైతు బందు ఎలా వస్తదని ప్రశ్నించారు. వీఆర్ఏ, వీఆర్ఓలను తీసుకొస్తామని అంటున్నారు.. అది మనకు అవసరమా అని కేసీఆర్ అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదని చెప్పారు. పని చేసే నరేందర్ రెడ్డి కావాలా.. ఫాలుతు మాటలు మాట్లాడే రేవంత్ కావాలా అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వ్యక్తి అది తనకు మెడల్ అంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ లో 15 మంది మోపయిర్రు.. నేను సీఎం అంటే నేను సీఎం అంటున్నారని చెప్పారు. నరేందర్ రెడ్డిని గెలిపియండి, ఆయనకు ప్రమోషన్ వస్తదని కేసీఆర్ అన్నారు.ఇంతకు ముందు మంచి నీటికి గోస ఉండేది, కానీ నేడు అది లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కంటి వెలుగు అనేది దేశంలో ఎవరైనా చేశారా? మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో అంగి ఊడేదాక కొడతారు.. కొడంగల్ లో లాగు ఊడే దాక కొట్టండని విమర్శనాస్త్రాలు సంధించారు. కొడంగల్ కు ఒకరోజు వచ్చి రోజంతా ఉంటా.. ఎన్ని కోట్లు అడిగినా నిధులు ఇస్తానని తెలిపారు.. కొడంగల్ అభివృద్ధి బాధ్యత తనది అని సీఎం కేసీఆర్ అన్నారు. ఏడాది లోపల పాలమూరు`రంగారెడ్డి ద్వారా నీరు అందుతదని చెప్పారు.



# కేసీఆర్ రాసిపెట్టుకో

''ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరు గెలుస్తారో రాష్ట్ర ప్రభుత్వం అదే వస్తుంది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది. మీరు కట్టిన ప్రాజెక్టులు చూపించి బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి. మేము కట్టిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు చూపించి ఓట్లు అడుగుతాం. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం. బీఆర్ఎస్ అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ ఊహాలోకంలో ఉంచారు. ఆయన మాత్రం 150 రూముల బంగ్లా కట్టుకున్నాడు. బోధన్ ఏసీపీకి చెప్తున్నా.. నీ నౌకరి నువ్వు చెయి.. బీఆర్ఎస్ కార్యకర్తలాగా చేయకు.. డిసెంబర్ 3వ తేదీ తర్వాత ఏమైతదో చూడు కేసీఆర్'' అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.



**మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది**
**పోడు భూముల సమస్య తీరలేదు**
**గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు**
**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

తెలంగాణ వీణ, నిజామాబాద్ : సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు దర్పల్లిలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...''డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరవలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడిరచారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు.ఎర్రజొన్న రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయలేదు. పసుపు బోర్డు తెస్తానన్న గుండోడు ఎక్కడికో పోయిండు. నేను పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంత యువకులు నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయమని అడిగారు. అధిష్ఠానం నన్ను కామారెడ్డిలో పోటీ చేయమని ఆదేశించింది'' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది**

# అక్బరుద్దీన్ పై కేసు నమోదు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదైంది. పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్‌లోని పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీసీపీ రోహిత్ రాజు తెలిపారు. ప్రచార సమయం ముగిసిందని, ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కు మంగళవారం రాత్రి 10 గంటలు దాటిన తరువాత సూచించారు. నిర్ణీత సమయం ముగిసిన తరువాత లలితాబాగ్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రచారం నిలిపివేయాలని పోలీసులు సూచించారు. కానీ సంతోష్ నగర్ సీఐ శివ చంద్రపై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మిమ్మల్ని పరుగులు పెట్టించాలా, నాలో ఇంకా సత్తా ఉందంటూ వేలెత్తి చూపిస్తూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. దాంతో పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటి పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ లలితాబాగ్‌లో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. అయితే రాత్రి 10 గంటలు దాటిపోయిందని ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ అక్బరుద్దీన్ కు సూచించారు. పోలీసులు చెప్పిన మాటతో అక్బరుద్దీన్ ఆవేశానికి లోనయ్యారు. నన్నే ఆపుతావా, కత్తులు దిగాయి, బుల్లెట్లు దిగాయని నాలో సత్తా తగ్గింది అనుకుంటున్నావా అంటూ పోలీసులపై మండిపడ్డారు. కనుసైగ చేస్తే చాలు పోలీసులను ఇక్కడి నుంచి పరిగెత్తిస్తామంటూ సంతోష్ నగర్ సీఐకి అక్బరుద్దీన్ వార్నింగ్ ఇచ్చారు. సమయం మించిపోయిందని పోలీసులు వారిస్తున్నా.. తన దగ్గర సైతం వాచీ ఉందని, ఇంకా 5 నిమిషాలు ప్రచారం చేసుకునే టైం ఉందని అక్బరుద్దీన్ అన్నారు. తనను ఆపడం ఎవరివల్ల కాదని, ఈ 5 నిమిషాలు కచ్చితంగా ప్రచారం చేస్తానంటూ సీఐతో వాగ్వాదానికి దిగారు. గతంలో ఉన్న ఆవేశం, సత్తా ఇంకా తనలో ఉందని, మిమ్మల్ని పరుగులు పెట్టించమంటావా అంటూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. మంగళవారం రాత్రి పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటివి చేయడంతో పలు సెక్షన్ల కింద ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేటీఆర్ ఫోన్ కాల్ ఆడియోను షేర్ చేసిన కాంగ్రెస్!



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వ, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలకు పదును పెంచుతున్నాయి. తాజాగా కాంగ్రెస్.. కేటీఆర్ ఫోన్ కాల్ ఆడియోను నెట్టింట పంచుకుంది. కేటీఆర్ సొంత నియోజకవర్గంలోనే కేడర్ ప్రచారానికి పోవాలంటే వెనకాడుతోందని కామెంట్ చేసింది. నాయకులకు ఫోన్లు చేసి బ్రతిమలాడుకునే పరిస్థితికి బీఆర్ఎస్ వచ్చిందని ఎద్దేవా చేసింది. సిరిసిల్లలో కేటీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని కామెంట్ చేసింది. కేటీఆర్ ఫోన్ కాల్‌గా కాంగ్రెస్ చెబుతున్న ఆడియోలో మంత్రి..సిరిసిల్ల స్థానిక నాయకులను ఎన్నికల ప్రచారం గురించి అప్రమత్తం చేశారు. రాష్ట్రం మొత్తం సిరిసిల్ల వైపు చూస్తోందని హెచ్చరించారు. ఈ వారం రోజులు ఏ ఊరి వాళ్లు ఆ ఊరిలో.. ఏ బూత్ వాళ్లు ఆ పరిధిలో పటిష్ఠంగా ఇంటింటా ప్రచారం చేయాలని మంత్రి చెప్పినట్టు ఆడియోలో వినిపించింది. రాబోయే వారం రోజులు సిరిసిల్లలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ సూచిస్తున్నట్టు ఆడియోలో ఉంది. ఎవరి మాటలు పట్టించుకోకుండా, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీలు, అందరూ కలిసి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు పదిమంది పది రకాలుగా మాట్లాడటం బంద్ చేయాలని హెచ్చరించారు. మెజార్టీ తగ్గుతుందని మనోళ్లే ప్రచారం చేస్తున్నారని, మనల్ని మనమే తగ్గించుకోవద్దని అక్కడి నాయకులకు కేటీఆర్ క్లాస్ తీసుకున్నట్టు ఉన్న వీడియోను కాంగ్రెస్ షేర్ చేసింది.

# బర్రెలక్క కు జేడీ సపోర్ట్

తెలంగాణ వీణ, హైదరాబాద్ : బర్రెలక్క ఈ పేరు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కొత్తగా.. పెద్దగా వినిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ హేమాహేమీలు రకరకాల పార్టీల నుంచి బరిలో దిగుతున్నారు. ఇదే క్రమంలో స్వతంత్ర అభ్యర్థులు కూడా రాజకీయ నాయకులను ఢీ కొట్టేందుకు ప్రచారంలో వేగం పెంచారు. నామినేషన్ మొదలు ప్రచారం వరకూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బర్రెలక్క రంగంలో దిగారు. ఈమె పేరు శిరీష. సామాజిక మాధ్యమాల్లో మంచి ఆదరణ కలిగిన యువ మహిళ. ఇక్కడి వరకూ చూసేందుకు బాగానే ఉంది. అయితే నిన్న మొన్నటి వరకూ ఒక పార్టీ నాయకులు అంటే మరొకరికి పడరేమో అని అనుకునేవాళ్ళు. కానీ తమకు ఎవరు అడ్డొచ్చినా అడ్డం తొలగించుకుంటాం అనే విధంగా మారిపోయాయి నేటి రాజకీయాలు. గెలుపు కోసం ఎంతటి నీచానికైనా ఒడిగడతారనేందుకు అద్దం పడుతోంది ఈ సంఘటన.కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం వెనచర్లలో ఈమె ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. శిరీషతో పాటూ ఆమె సోదరుడు కూడా ఉన్నాడు. ఇంటింటికి వెళ్లి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని దుండగులు ఆమె సోదరుడిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన సామాన్యుల మొదలు సెలబ్రిటీల వరకూ అందరినీ ఆలోచింపజేసింది. అందుకే ఆమెకు పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు. మన్న మాజీ మంత్రి ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటిస్తే.. నేడు సీబీఐ ఈడీగా పనిచేసి పదవీవిరమణ పొందిన జేడీ లక్ష్మీ నారాయణ స్పందించారు. శిరీష సోదరుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిరచారు. ఎక్స్ వేదికగా (ట్విట్టర్) ఆమెకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని తెలంగాణ డీజీపీ, ఎన్నికల కమిషన్, సీఈవో ను కోరుతూ ట్యాగ్ చేశారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**బర్రెలక్క సోందరుడిపై దాడి**

తెలంగాణలో ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుని చదువుకున్న జాబ్లు రావ డం లేదని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే బదులు బర్రెలు కాయడం బెటర్ అంటూ శిరీష అనే ఓ నిరుద్యోగ యువతి బర్రెలక్కగా సోషల్ మీడి యాలో ఫేమస్ అయిన విషయం తెలిసిందే. కాగా, నిరుద్యోగుల గొంతుకనవుతానంటూ బర్రెలక్క ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగింది. మహబూబ్ నగర్లోని కొల్లాపూర్ నియోజకవర్గం నుండి బర్రెలక్క పోటీ చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో శిరీష నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ బర్రెలక్క కొల్లాపూర్ పరిధిలోని పెద్ద కొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ క్రమంలో గుర్తు తెలి యని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె ఆమె సోదరుడిపై దాడి చేశారు. దీంతో బర్రెలక్క కన్నీ రు పెట్టు కుంది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లా డు తూ.. ఓట్లు చీల్చుతాననే భయంతోనే తనపై దాడి చేశారని అన్నారు.తనపై దాడి చేసింది ఏ పార్టీ వారో తెలిదయన్నారు. రాజకీయాలు అంటేనే రౌడీయిజం అనేవారు. కానీ తాను ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నానన్నారు. నిరుద్యోగుల కోసం పోరాడా టానికి వస్తే.. తనపై ఇలా దాడులు చేస్తున్నారని ఆమె బోరున విలపించారు. ఇప్పటి వరకు తనకు ఎన్నో బెదిరింపు కాల్స్ వచ్చిన తను ఎవరీ పేరు బయ టపెట్టలేదన్నారు.







# మళ్లీ రోజా వర్సెస్ బండారు

తెలంగాణ వీణ, విశాఖపట్టణం : మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి వర్సెస్ వైసీపీ మంత్రి, ఎమ్మెల్యే రోజా యుద్ధం ఆగినట్లే ఆగి మరోసారి మొదలైంది. నెల రోజుల క్రితం రోజాపై బండారు అసభ్యకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అప్పుడే ఆయన్ను అరెస్ట్ చేశారు. తర్వాత విడుదల కూడా చేశారు. బండారు వ్యాఖ్యలపై మహిళ సంఘాలతో పాటు మహిళా కమిషన్ సైతం మండిపడిరది. ఓ మహిళా, అందులోనూ ప్రజాప్రతినిధి అయిన మహిళపై ఇలాంటి కామెంట్స్ చేస్తారా అంటూ ఆయనపై విరుచుకుపడ్డారు. బండారు వ్యాఖ్యలతో రోజా కంటతడి కూడా పెట్టారు. ఇప్పుడు మరోసారి ఆయనపై న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. మాజీమంత్రి, టీడీపీ నేత బండారుపై మంత్రి రోజా పరువునష్టం దావా వేశారు. నగరి కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్ దాఖలు చేశారు రోజా. మాజీ మంత్రి బండారుతో పాటు మరో ఇద్దరిపై పిటిషన్ వేశారు. నగరి టీడీపీ ఇంచార్జ్ గాలి భానుప్రకాశ్‌తో పాటు ఓ ప్రముఖ టీవీ ఛానెల్‌కు చెందిన వ్యక్తిపైనా పిటిషన్ వేశారు. మంత్రి రోజా పిటిషన్‌ని కోర్టు స్వీకరించింది. రోజా స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు మంత్రి రోజాపై బండారు సత్యనారాయణ అనుచిత వ్యాఖ్యలు చేశారు. తన దగ్గరున్న వీడియోలు బయటపెడితే రోజా, ఆమె భర్త ఆత్మహత్య చేసుకుంటారని, ఆమె కుటుంబం చిన్నాభిన్నమవుతుందన్నారు. ఈ అనుచిత వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్ గత నెలలో సిరీయస్ అయింది. బండారు సత్యనారాయణను అరెస్టు చేయాలంటూ డీజీపీకి లేఖ రాశారు ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ.'బ్లూII', 'గెస్ట్ హౌస్', 'బII బతుకమ్మ' లాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం టీడీపీను ఇరకాటంలో పడేశాయి. ఓ మహిళా మంత్రితో టీడీపీ నేతలు మాట్లాడే తీరు ఇదేనా అని వైసీపీ నేతలు ప్రశ్నించారు.

# ఆటోను ఢీకొన్న లారీ, పలువురు విద్యార్థులకు తీవ్రగాయాలు



తెలంగాణ వీణ, విశాఖపట్నం : విశాఖపట్నంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంతో దూసుకొచ్చిన లారీ.. వెనుక నుంచి స్కూల్ పిల్లల ఆటోను ఢీకొ ట్టింది. ఈ ఘటనలో ఎనిమిది చిన్నా రులకు తీవ్ర గాయాలయ్యాయి. పలు వురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఘటనా స్థలంలో హృదయ విదారకర దృశ్యాలు అంద రినీ కలిచివేస్తున్నాయి. ఈ ఘటన బుధవారం ఉదయం విశాఖలోని సం ఘం ? శరత్ థియేటర్ దగ్గర చోటు చేసుకుంది. గాయపడ్డ చిన్నారులు స్కూల్ విద్యార్థులుగా గుర్తిం చారు. చిన్నారులను వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు.కాగా.. ఆటోను ఢీకొట్టిన అనతరం లారీ డ్రైవర్ పారిపోతుం డగా స్థానికులు పట్టుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. రెడ్ సిగ్నల్ పడిన ప్పటికీ హైస్పీడ్లో వచ్చి వెనుక నుంచి లారీ ఆటోను డీకొట్టింది. హెవీ వెహిక ల్స్కి నిషేధం ఉన్న సమయంలో లారీ సిటీలోకి వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు.ఈ ఘటనకు సంబం ధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్టు



తెలంగాణ వీణ, చిత్తూరు : చిత్తూరులో దొంగతనానికి పాల్పడిన తమిళనాడు రాష్ట్రం, తిరుచ్చి కి చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు పోలీసులు అరెస్టు చేశారు.వారి నుండి పదిహేడు లక్షల రూపాయల విలువ కలిగిన 440 గ్రాముల చోరీ చేసిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కారులో బంగారు వస్తువులను చోరీ చేశారని భాదితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.


# రిమ్స్ లో 15 మంది వైద్య విద్యార్థుల సస్పెన్షన్

తెలంగాణ వీణ, ఒంగోలు : ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో 15 మంది విద్యార్థుల పై సస్పెన్షన్ వేటు పడిరది. ఘర్షణకు కారకులైన ఇరువర్గాలకు చెందిన 15 మంది విద్యార్థులను సస్పెన్షన్ చేసారు. విచారణ కమిటీ నివేదిక వచ్చే వరకు హాస్టల్లోకి అనుమతించబోమని ప్రిన్సిపల్ వెల్లడిరచారు.

## కోట్లాది భక్తులకు ఆధ్యాత్మిక గురువు భగవాన్

# శ్రీ సత్య సాయిబాబా

**బాబా జయంతి**



తెలంగాణ వీణ, పుట్టపర్తి : కోట్లాది భక్తులకు ఆయన ఆధ్యాత్మిక గురువు. ఆయన కులాలకు, మతాలకు అతీతంగా నిలిచారు. ఆయన భక్తులలో హిందువులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు కూడా చాలామంది ఉన్నారు. సత్యసాయి బాబా వారు సత్యనారాయణ రాజుగా 1926 నవంబరు 23న పెద్ద వెంకప్ప రాజు, ఈశ్వరమ్మ దంపతులకి, ఓ నిరుపేద వ్యవసాయ భట్టు రాజుల కుటుంబంలో అనంతపురం జిల్లా లోని, పుట్టపర్తి అనే కుగ్రామంలో జన్మించాడు. బాబాకు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. బాబా చిన్న వయసులోనే చాలా అద్భుతాలు చేశాడని చెబుతారు. చిన్న వయసులోనే బాబా అపర మేధావి, సేవాభావం గల వ్యక్తిగా ముద్ర పడ్డారు. అపర మేధావి అయిన బాబాకు నాట్యంలో, సంగీతంలో, రచనలలో మంచి పట్టు ఉంది. బాబా స్వయంగా పాటలు, పద్యాలు రాసి భక్తులను వినిపించాడు.1940వ సంవత్సరం మార్చి 8వ తేదిన తన సోదరుడు శేషమ రాజుతో కలిసి ఉరవకొండలో ఉన్న సమయంలో బాబాను ఓ తేలు కుట్టిందంట. ఆ సమయంలో బాబా తన స్పృహను కోల్పోయారంట. తేలు కుట్టిన కొద్ది రోజులకు బాబా బిహేవియర్‌లో మార్పు వచ్చింది. తనకు తాను నవ్వుకోవడం, ఏడ్వటం, అప్పటికప్పుడే నిశ్శబ్దంగా మారి పోవడం చేసేవారు. ఆ సమయంలో ఇతను తనకు ఇంతకుముందు ఏ మాత్రం పరిజ్ఞానం లేని సంస్కృతంలో పాటలు పాడేవారు. బాబా పరిస్థితి చూసి వైద్యులు హిస్టేరియా అని నమ్మేవారు. దీంతో చేసేది లేక బాబా తల్లిదండ్రులు బాబాను పుట్టపర్తికి తీసుకు వచ్చారు. వారు బాబాను అనేకమంది వైద్యుల వద్దకు, ఆధ్యాత్మిక గురువుల వద్దకు తీసుకు వెళ్లారు.మే 23 1940లో బాబా చేసిన ఓ చర్య వల్ల బాబా తండ్రి బాబాను ఓ అద్వితీయ మహోన్నతుడుగా భావించాడు. బాబా తండ్రి ఓ కర్ర తీసుకొని నీవెవరు అని అడిగాడు. అప్పుడు బాబా తాను షిరిడీ సాయిబాబా ప్రతిరూపాన్ని అని చెప్పాడు. ఆ తర్వాత బాబా తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పారు. తాను షిర్డీ సాయికి ప్రతిరూపం అని చెప్పడం, తనకు ఎవరితోనూ సంబంధాలు లేవని చెప్పడంతో ఆయనకు భక్తులు తయారవడం ప్రారంభం అయింది. పద్నాలుగేళ్లకే బాబా ఆధ్యాత్మిక మార్గం పట్టారు. ఆ తర్వాత సత్యసాయి మద్రాసుకు, దక్షిణ భారతంలో పర్యటనలు ప్రారంభించారు. దీంతో తొందరగానే ఆయనకు భారీ సంఖ్యలో భక్తులు తయారయ్యారు. 1944వ సంవత్సరంలో భక్తులు బాబా స్వగ్రామం పుట్టపర్తిలో ఓ మందిరాన్ని నిర్మించారు. ఆ తర్వాత 1948లో ప్రారంభం అయిన ప్రశాంతి నిలయం 1950కి పూర్తయింది. 1957వ సంవత్సర కాలంలో బాబా ఉత్తర భారత దేశ దేవాలయాల సందర్శనకు వెళ్లారు. 1954లోనే బాబా చిన్న పాటి గ్రీన్ హాస్పిటల్‌ను పుట్టపర్తిలో నిర్మించారు. 1963లో బాబాకు నాలుగుసార్లు గుండెనొప్పి వచ్చింది. ఆ సమయంలో బాబా తాను మరణించాక కర్ణాటకలో ప్రేమసాయి అవతారం ఎత్తుతానని చెప్పారు.ఆ తర్వాత 1968 జూన్ 29న బాబా మొదటిసారి విదేశాలకు వెళ్లారు. ఉగండా, నైరోబీ తదితర దేశాలకు వెళ్లారు. ఆయా దేశాలకు వెళ్లిన బాబా తాను ఏ మత పరంగా రాలేదని ప్రేమను పంచడానికే వచ్చానని చెప్పారు. తనవైపు ఎవరినీ తిప్పుకోవడానికి, ప్రలోభ పెట్టడానికి రాలేదని, కేవలం ప్రేమ పంచి, ఎవరిపై వారికి నమ్మకం కలిగించడానికే వచ్చానని ఆయా దేశాలలో చెప్పేవారు.మన రాష్ట్రం రాజధానిలో ప్రసిద్ధి పొందిన శివం మందిరాన్ని 1973లో ఎస్టాబ్లిష్ చేశారు. అలాగే 1981 జనవరి 19న చెన్నైలో సుందరం మందిరాన్ని ప్రారంభించారు. 1995లో రాయలసీమ ప్రాంతంలో బాబా నీటి ప్రాజెక్టు పనులు చేపట్టారు. 2001లో పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించారు. బాబా 2005వ సంవత్సరం నుండి వీల్ చైర్‌కే పరిమితం అయ్యారు. తాను దేహం కలవాడిని కాదని, దేహిని అని చెప్పారు. తాను నిర్యాణం చెందినప్పటికీ మళ్లీ పుడతానని పలు సందర్భాల లో చెప్పారు. అయితే భక్తుల ప్రార్థనలే తనకు ప్రాణం అని కూడా చెప్పారు. ప్రతి దేహం గిట్టక తప్పదని చెప్పారు.బాబా తన భజనల సీడీలను చాలా విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తుల ను, వేల సేవాకేంద్రాలు, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబ తాను స్థాపించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లోనే గత నెల 28న మంచాన పడ్డారు. 28 రోజుల అనంతరం బాబా ఆదివారం ఏప్రిల్ 24న ఉదయం 7.40 నిమిషాలకు నిర్యాణం చెంది బాబా భక్తులలో విషాదం నింపారు.

## 27 28 న విజయవాడలో జరిగే

# కార్మిక కర్షక మహాధర్నాను జయప్రదం చేయండి

**సి ఐ టీ యూ రైతు సంఘం**




తెలంగాణ వీణ, డోన్ కార్మిక కర్షక మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 27,28 న విజయ వాడ జింఖానా గ్రౌండ్స్ లో జరుగు మహాధర్నాను కార్మికులు,కర్షకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,రైతు సంఘం మండల అధ్యక్షులు బి.నాగ మద్దయ్య పిలుపునిచ్చారు. స్థానిక కొండపేటలోని మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సీనియర్ నాయకులు జి.కొండయ్య, రైతు సంఘం గౌరవాధ్య క్షులు కోయిలకొండ నాగరాజు,సిఐటియు మండల, పట్టణ అధ్యక్షులు ఏవి.భాస్కర్ రెడ్డి,నక్కిశ్రీకాంత్ లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలతో ప్రజల సంపదను వారికి కట్టబెట్టడంలో పోటీలు పడుతున్నాయన్నారు.ప్రజలపై అన్ని రకాలుగా భారాలు మోపుతూ వారి నడ్డి విరుస్తున్నాయని ఎద్దేవా చేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ వారి హక్కులు హరించి వేస్తూ యజమానులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తేవడం కార్మికులను బానిసలుగా మార్చడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనుక లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక హక్కులను పునరుద్ధరించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలఅన్నారు. ప్రభుత్వ విధానాలతో పేదరికం,నిరుద్యోగం,దారిద్యం,ఆకలి కేకలు అధికమయ్యాయి అన్నారు,ఆకాశాన్ని అంటుతున్న పెట్రోల్,డీజిల్ ధరలతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుల బ్రతుకు భారంగా మారిందన్నారు,మరోవైపు అసలే సంక్షోభంలో ఉన్న రవాణా రంగం మరింత సంక్షోభంలోకి కురుకుపోయిందని ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడిన లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు పరోక్షంగా ఆధారపడిన లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు దాపురించాయని కావున పెట్రోల్ డీజిల్ పై జి యస్ టీ విధానం అమలు చేయాలని,ప్రభుత్వ పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు,ఆహార భద్రతకు భరోసా ఇవ్వాలని,కోవిడ్ సాకు తో సీనియర్ సిటిజన్స్ మహిళలు,వికలాంగులు,క్రీడాకారులకు ఉపసంహరించిన రైల్వే రాయితీలను పునరుద్ధరించాలన్నారు.రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించి వారు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు ఆత్మహత్యలను ఆపాలన్నారు.రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నదని కరువు కొంచెమే ఉన్నదని చెప్పడానికి పాలకులు సిగ్గుపడాలని దిక్కుతోచని పరిస్థితులలో రైతులు పేదలు, కూలీలు ఊళ్లకు ఊళ్లే పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా విజయవాడలో రెండు రోజుల పాటు జరిగే మహా ధర్నాలో కార్మికులు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## 27 నుంచి డిసెంబర్ 1 వరకు

# శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ వెల్లడి**



తెలంగాణ వీణ, తాడేపల్లిగూడెం : ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం గ్రామంలో ఈనెల 27 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ వెల్లడిరచారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసంలో బుధవారం ఈ మహా కృతువుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కొట్టు వెంకటేశ్వరరావు 62 సంవత్సరాల క్రితం గోపీనాథ పట్నం గ్రామంలో ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలతో ఆలయాన్ని తీర్చిదిద్దారన్నారు. కళ్యాణ మండపం, గీతా మందిరం, రామకోటి కృతువు, భగవత్ సంబంధిత విగ్రహాలు ఏర్పాటు చేసి ఆలయాలను నిర్మించి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని వివరించారు. దానిని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాతి కట్టడంతో ఆలయం నిర్మాణం చేపట్టామని మంత్రి కొట్టు చెప్పారు. కొన్ని వందల సంవత్సరాలు పాటు చెక్కు చెదరకుండా పదిలంగా ఉండేలా రాతి కట్టడంతో ఆలయాన్ని నిర్మించామన్నారు. తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతి పుణ్య దంపతుల దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా ఈనెల 27 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించ తలపెట్టినట్లు వెల్లడిరచారు. ఈనెల 27వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల 37 నిమిషాల శుభ ముహూర్తం నుంచి ఈ మహా కృతువు ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు శాంతి హోమాలు, ఆగమ శాస్త్రానుసారం అనేక దైవిక భక్తి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతిరోజు విశేషమైన పూజలు, యజ్ఞ యాగాలు, హోమాలు, అభిషేకాలు తదితర దైవ సంబంధిత కార్యక్రమాలు పండిత శ్రీమాన్ డాక్టర్ వేదాంతం రాజ గోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహిస్తారని వివరించారు. డిసెంబర్ ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల 21 నిమిషాలకు శుభ ముహూర్తాన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ, సాధని కుమారి దంపతులచే శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట నిర్వహించబడుతుంది. అదేరోజు ఉదయం 11 గంటల నుంచి అన్నప్రసాద వితరణ జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన పత్రాలు విడుదల కార్యక్రమంలో ఆయనతోపాటు యూత్ లీడర్ కొట్టు విశాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర రావు, జే సి ఎస్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, ఏఎంసి డైరెక్టర్ గార్లపాటి వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే మెరుగైన భవిష్యత్తు

**భారీ బైక్ ర్యాలీ లో వంతాల నాగేశ్వరరావు**



తెలంగాణ వీణ, అరకులోయ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే భావితరాలకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని అరకు పార్లమెంటు కోశాధికారి వంతాల నాగేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రోజున కించుమండ పరిధిలోనుండి అరకు లోయ పట్టణంలో వరకు ఆరు మండలాలు కార్యకర్తలు నాయకులు కలిసి అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ అనే కార్యక్రమం ను తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మ్యానిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజలకు వివరించారు.తెలుగుదేశం పార్టీతోనే బడుగు,బలహీన వర్గాల సమాన అభివృద్ధి జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు మాజీ ఎంపిటిసి సాకేరి, అర్జున్ వంతాల చంటి మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోల్లోరి ప్రసాద్ మంద్యగురు స్వామి మంద్యా సాకేరి తిరుపతి జనసేన నాయకుడు బంగురు రామదాసు టిడిపి నాయలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు

**కేరళ తమిళనాడు రాష్ట్రాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ**

తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో కేరళ తమిళనాడు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తాజాగా వెల్లడిరచింది. ఈ మేరకు హెచ్చరికలు చేసింది. రెండు రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు రాష్ట్రాలతోపాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, యానాంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.కాగా బుధవారం, గురువారం కేరళలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ (ఎఓఆ) అంచనా వేసింది. ఇక తమిళనాడు, పుదుచ్చేరిలో నేడు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరించింది. వాతావరణ విభాగం హెచ్చరికలతో కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ముందు జాగ్రత్తగా పాఠశాలలకు సెలవు ప్రకటించాయి.

## ఢల్లీలో మరింత తీవ్రమైన వాయు కాలుష్యం



తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : దేశ రాజధాని ఢల్లీలో వాయు కాలుష్యం మరింత తీవ్రమైంది. నగరంలో ఎప్పుడూ ఉండే కాలుష్య వాతావరణానికి శీతాకాలంలో కురిసే పొగమంచు తోడైంది. పొగమంచులో దుమ్మదూళి రేణువులు పేరుకుపోయి కాలుష్యం పెరుగుతున్నది. పైగా పంజాబ్ సహా పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతతో వచ్చే పొగలు ఢల్లీ కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయి.బుధవారం ఉదయం ఢల్లీలో వాయు కాలుష్య తీవ్రత అత్యంత తీవ్ర స్థాయికి చేరుకున్నదని, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపింది. తీవ్ర కాలుష్యం కారణంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటిందని వెల్లడిరచింది. అశోక్ విహార్ ఏరియాలో 405గా, జహంగీర్‌పురి ఏరియాలో 428గా, మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియం దగ్గర 404గా, ద్వారకా సెక్టార్ 8 వద్ద 403గా ఏక్యూఐ ఉన్నదని సీపీసీబీ ప్రకటించింది.

## సీఎం జగన్ పై ఫిర్యాదు



తెలంగాణ వీణ, పులివెందుల : భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సీఎం జగన్‌పై కడప జిల్లా పులివెందులలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగన్ అవినీతిపై విచారణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. . అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్త మొదలుకుని ముఖ్యమంత్రి జగన్ వరకు అంతా కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. పులివెందుల వాసి సీఎం జగన్.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే దోచుకోవడం మొదలుపెట్టారని ఆరోపించారు.మద్యం ద్వారా 50 వేల కోట్లు, గ్రానైట్‌లో 30 వేల కోట్లు, ఇసుక ద్వారా 12 వేల కోట్లు, పారిశ్రామిక, చుక్కల భూముల ద్వారా 20 వేల కోట్లు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా 9 వేల కోట్లు, ఎర్రచందనం ద్వారా 15 వేల కోట్లు, విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్లతో రూ.10 వేల కోట్లు దోచుకున్నారు. పోర్టులు, అమూల్, బైజూస్ నుంచి కమిషన్లు, సినిమా, ఇతర పరిశ్రమల నుంచి వాటాలు.. ఇలా రూ.1.65 లక్షల కోట్లు వెనకేశారని ధ్వజమెత్తారు.

## బీజేపీ కీలక నేత అశ్వద్ధామరెడ్డి రాజీనామా

తెలంగా వీణ, హైదరాబాద్ : బీజేపీ నుంచి ఇతర పార్టీల్లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇటీవలే విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతలు రాజీనామా చేయగా.. బుధవారం మరో కీలక నేత అశ్వద్ధామరెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఆర్టీసీ కార్మికుల సంఘం మాజీ నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో అశ్వత్థామరెడ్డి కీలక పాత్ర పోషించారు. అయితే ఈటల రాజేందర్‌తో కలిసి ఆయన బీజేపీలో చేరారు. ఆయనకు బీజేపీ వనపర్తి టికెట్ ఇచ్చింది. కానీ ఆయన పోటీ నుంచి వైదొలగిన విషయం తెలిసిందే.



# జగన్ బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ





తెలంగాణ వీణ, న్యూఢల్లీ : ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది. శుక్రవారం జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన రిప్లై ఆధారంగా జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును రఘురామ సుప్రీంలో సవాలు చేశారు.గత విచారణలో ఏపీ సీఎం జగన్ కేసులో విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. రఘురామ వేసిన బదిలీ పిటిషన్ ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్, ఎం.శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానంద రెడ్డి, పి.శరత్ చంద్రారెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజయలక్ష్మి , పీఎస్ చంద్రమౌళి, జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థలకు నోటీసులిచ్చింది. సీఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ పదేళ్లుగా నత్తనడకన సాగుతోందని, అందుకే మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల ఎంపీ రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకూ 3,041 సార్లు వాయిదా పడ్డాయి. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదు. ప్రధాన నిందితుడు జగన్ కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారు. దీని వల్ల కేసు విచారణకు అంతు లేకుండా పోతుంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే కేసు విచారణ ప్రారంభమయ్యే స్థితి కనిపించడం లేదు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి. ఈ కేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలి.' అని రఘురామ పిటిషన్ లో పేర్కొన్నారు. నిజానికి వైసీపీ ఎంపీ అయిన రఘురామ కృష్ణంరాజు ఆ పార్టీకి రెబల్ గా మారారు. సీఎం జగన్, ఏపీ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఆయన్న ఓసారి ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో రఘురామ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో వ్యతిరేకమయ్యారు. ఆయనపై అనర్హత వేటు వేయించడానికి వైసీపీ అధినేత జగన్ చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన పార్టీ ఫిరాయించలేదు. ఈ కారణంగా వేటు పడలేదు. అదే సమయంలో ఆయనపై సస్పెన్షన్ వేటు కూడా వేయలేదు. దీంతో అధికారికంగా వైసీపీ ఎంపీగానే కొనసాగుతున్నారు. సీఎం జగన్ పై గతంలోనూ ఎంపీ రఘురామ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో జగన్ బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో నిందితులైన వారికి వివిధ పదవులు కట్టబెట్టడం, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నారని ఇందుకు సాక్ష్యాలుగా కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్ ను సీబీఐ కోర్టు కొట్టేయడంతో హైకోర్టును ఆశ్రయించారు.

# రైతు బీమా తరహాలోని చేనేత భీమా

**ప్రపంచంలోనే అందించిన ఏకైక నాయకుడు**
**సీఎం కేసీఆర్**
**45 సంవత్సరాలకే పెన్షన్ వర్తించేటట్టు**
**ప్రభుత్వం ఆలోచన చేయాలి**
**బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు**
**అధ్యక్షుడు తట్టే మహేష్**

తెలంగాణ వీణ, జోగులాంబ గద్వాల : గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు ఏమాత్రం కూడా చేనేత కార్మికులను స్థితిగతుల గురించి బతుకు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారిని ఎన్నికల సమయంలో ఓటు వేసి యంత్రాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్ గారు చేనేత కార్మికుల సిద్దిపేట జిల్లా గురించి తెలుసుకొని వారికి అండగా నిలవడం జరిగింది. అదేవిధంగా మంత్రి కేటీఆర్ చేనేత కార్మికుల శాఖ మంత్రి కావడంతో చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తూ వారికి ప్రతి ఒక్కరు జిఓ ట్యాగ్ను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి వారికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను చేనేత కార్మికుల కావలసిన ముడి సరుకులను అందించడం జరుగుతుంది. కాల్ చేనేత కార్మికులను కలను ప్రోత్సహిస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా వివిధ రకాల డిజైన్లతో చేనేత కార్మికుల చీరలను తయారు చేయించి రాష్ట్రంలోని ఆడపడుచులకు పంపిణీ చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు జీఎస్టీ రూపంలో దోపిడీ చేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాలలో చేనేత కార్మికుల చీరలు ఎంతో ప్రసిద్ధి చెందిన గద్వాల చీరలు అంటే ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన గద్వాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినది చేనేత కార్మికుల చీరలు వివిధ ప్రాంతాల నుండి గద్వాల కొచ్చి చీరలు కొంటారు ఈ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ జియో టాగ్ ను తీసుకోవాలి గతంలో తక్కువ జియో బ్యాగులు ఉండేది ఇప్పుడు మూడు నాలుగు వేల మంది జిఓ ట్యాగులను పొందడం జరిగింది ప్రతి ఒక్కరికి జియో బ్యాగున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ట్రిప్ పండును అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు కొత్తగా మిషిన్లు ప్రస్తుత ఆధునికరమైన పరిస్థితిలకు అనుకూలంగా మిషన్ రావడం జరిగింది త్వరలోనే వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అంది చాలని కోరారు.రైతులకు రైతు బీమా ఏ విధంగా ప్రభుత్వం అందిస్తుందో అదేవిధంగా చేనేత కార్మికులు అనుకోని సంఘటనలో చేనేత కార్మికులు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలచడానికి సీఎం కేసీఆర్ గారు దూర దృష్టితో ఆలోచించి చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఐదు లక్షల రూపాయలు చేనేత కార్మికుల కుటుంబానికి అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని గర్వంగా ఉందన్నారు. గద్వాల చేనేత పార్కులను కేంద్ర ప్రభుత్వం కేవలం చేనేత కార్మికులు అక్కడ మగ్గాలు మేసి రంగులు వేసి ఇంటికి వచ్చి విధంగా షరతులు వర్తించే విధంగా ప్రక్రియ ఏర్పాటు చేయడం దీనివల్ల ఇబ్బంది రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ల జరిగింది. ప్రభుత్వం స్థానికులంగా స్పందించి చేనేత పార్క్ ను కూడా త్వరలో పక్కనే మగ్గాలు పైన ఇల్లును ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలతో అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయనకు కొనియాడారు.భవిష్యత్తులో చేనేత కార్మికులకు అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తట్టే మహేష్ డిమాండ్ చేశారు

# అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**పుట్ట మధుకర్ కు మాజీ మావోయిస్టుల హెచ్చరిక**




తెలంగాణ వీణ, మంథని : ముత్తారం మండలం ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై మంగళవారం రాత్రి మహా ముత్తారం మండలం మీనాజీపేటలో జరిగిన దాడిని మాజీ మావోయిస్టు నేత బంగారపు చంద్రన్న తీవ్రంగా ఖండిరచారు. బుధవారం ఆయన మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దాడిపై మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంథని ఎమ్మెల్యే మాజీ నక్సలైట్లకు లైసెన్సు లేని తుపాకులు కత్తులు ఇచ్చి దాడులు చేయిస్తున్నారని మధుకర్ చెప్పడం ఆయన దిగజారుడు చర్యకు నిదర్శనం అన్నారు. కొన్ని దశాబ్దాలు ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు పోరాటం చేసిన తమను పుట్ట మధుకర్ అవమానపరిచేలా ప్రకటనలు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అలాగే పైన నక్సలైట్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఇచ్చిన హామీపై లొంగిపోయిన నక్సలైట్ల విషయంలో ఎలాంటి సానుకూల చర్యలు చేపట్లేదని తెలుపుతూ 5 ఎకరాల భూమి రెండు గంటల ఇంటి స్థలం ఇప్పిస్తానని పుట్ట మధుకర్ ఇచ్చిన హామీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిలబెట్టుకోలేకపోయాడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాము కూడా తమ వంతు సహకారం అందించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో తామంతా పుట్ట మధుకర్ కు అండగా ఉన్నామని అప్పుడు తమ వద్ద ఆయుధాలు కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుపరచలేదని ఆయన గుర్తు చేస్తూ దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబడుతున్న ఎన్నికల్లో పాల్గొనే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఈ విషయాన్ని మరిచి మాపై కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని వారి చర్యలను విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు గ్రహించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ నక్సలైట్లు కొమురయ్య, చంద్రు శ్రీనివాస్, యేసుల పోచం, జంజర్ల శ్రీను, బొమ్మ బాపురెడ్డి, కండె గట్టయ్య, గాడెపు బానేష్, అడప శంకరయ్య, పావిరాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బండారును వదిలేది లేదు

**మంత్రి రోజా**

తెలంగాణ వీణ, తిరుపతి :తెలుగుదేశం పార్టీ నేత, మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మంత్రి ఆర్కే రోజాపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో బండారు సత్యనారాయణ మూర్తి అరెస్టెయ్యారు. ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్న సంగతి తెలిసిందే. మంత్రి ఆర్కే రోజా సైతం బండారు సత్యనారాయణ మూర్తిని వదిలేది లేదు అని హెచ్చరిస్తున్నారు. పరువు నష్టం దావా వేయడంతో పాటు అవసరమైతే సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించి తానేంటో చూపిస్తానని శపథం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి ఆర్కే రోజా తాను అన్నట్లుగానే టీడీపీ నేత బండారు సత్యనారాయ ణ మూర్తికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నారు. తనపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఏపీ మంత్రి రోజా నగరి కోర్టులో పరువునష్టం కేసు పెట్టారు. మంత్రి ఆర్కే రోజా తన న్యాయవాదులతో కలిసి నగరి కోర్టులో ఫిర్యాదు చేశారు.మహిళలను ఏమైనా అనొచ్చు అనుకునే బండారు సత్యనారాయణ మూర్తిలాంటి మగవాడికి బుద్ధి చెప్పాలని తాను నిర్ణయించుకున్నట్లు మంత్రి ఆర్కే రోజా తెలిపారు. తనలాంటి ఒక మంత్రిని, ఒక ప్రముఖ నటిని అయిన తనను ఎదుర్కొనలేక వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా తనను ఎదుర్కొనలేక పిచ్చిపిచ్చిగా వాగుతున్న బండారు సత్యనారాయణ, భాను ప్రకాశ్, ఓ మీడియా ప్రతినిధిలను వదిలిపెట్టేలది లేదని మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు. గతంలోనే వీళ్లందరినీ హెచ్చరించానని అందులో భాగంగానే నగరి కోర్టులో పరువు నష్టం దావా కేసు పెట్టినట్లు వెల్లడిరచారు.



## ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కూలీలు క్షేమం

**రక్షణ సహాయక చర్యలను మరింత ముమ్మరం**



తెలంగాణ వీణ, డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కూలీలు క్షేమంగానే ఉన్నారు. టన్నెల్ లోపల ఉన్నవారి క్షేమ సమాచారాన్ని తెలుసుకునేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలిస్తున్నాయి. గత 11 రోజులుగా సొరంగంలో ఉన్న బాధితుల వద్దకు ఆరు అంగుళాల పైపుద్వారా పంపిన ఓ ఎండోస్కోపీ కెమెరాలో కూలీలకు సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. ఆ దృశ్యాలను బట్టి వారంతా సురక్షితంగానే ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.సొరంగంలో చిక్కుకున్న బాధితులతో వారి కుటుంబసభ్యులను వీడియో ద్వారా మాట్లాడిరచారు. బాధితుల్లో ధైర్యం నింపే ఉద్దేశంతో అధికారులు ఈ ప్రయత్నం చేశారు. అందుకు సంబంధించిన వీడియోలను మీడియాకు అందజేశారు. కాగా, బాధితులకు కావాల్సిన ఆహారం, మంచినీళ్లను అధికారులు ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నారు. బాధితులను బయటికి తీసుకొచ్చేందుకు రక్షణ చర్యలను మరింత ముమ్మరం చేశారు.కాగా, సొరంగం ఉన్న కొండ పై భాగం నుంచి నిలువుగా తవ్వి, వెడల్పుగా ఉండే గొట్టాన్ని పంపించడం ద్వారా కూలీలను బయటకు తీసుకురావాలనే ప్రయత్నాలకు ఆటంకం ఏర్పడిరది. సొరంగపైన డ్రిల్ చేస్తుండగా మధ్యలో గట్టిరాయి తగిలింది. దాంతో సొరంగం పై నుంచి డ్రిల్ వేయడానికి బదులుగా.. సొరంగంలో కూలిన శిథిలాలకు ఒక చివరి నుంచి మరో చివరికి 60 మీటర్ల మేర డ్రిల్లింగ్ చేసేందుకు 'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ' ప్రయత్నిస్తున్నది.



## పద్మక్క వెంటే మున్నూరు కాపులు

### పద్మక్క గెలుపు కోసం ఏకగ్రీవ తీర్మానం

తెలంగాణ వీణ, మెదక్ : మెదక్ మండలం శివాయపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు పద్మక్క గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బుధవారం మెదక్ మండలం శివాయపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్తపల్లి కిష్టయ్య ఆధ్వర్యంలో.. మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి గెలుపు కోసం మున్నూరు కాపుల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి కి తీర్మానం కాపీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తపల్లి కిష్టయ్య మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఇంతకుముందున్న ప్రభుత్వాలు ఏ కులాన్ని గుర్తించేవి కాదని అన్నారు. ఈరోజు కులవృత్తులను గుర్తించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఉపాధ్యక్షులు దూసల నర్సింలు, కార్యదర్శి తోట్ల రాములు, సహాయ కార్యదర్శి కొత్తపల్లి బాలేష్, కోశాధికారి ఆకుల సత్తయ్య, మున్నూరు కాపు సభ్యులు కొత్తపల్లి నరేందర్, కొత్తపల్లి ప్రభాకర్, కొత్తపల్లి రాజు, కొత్తపల్లి రవి, తోట్ల విట్టల్, తోట్ల మల్లేశం, దూసల సత్యనారాయణ, కొత్తపల్లి నాగరాజు, ఆవుసులపల్లి వెంకటి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తెలంగాణా వీణా.బాచుపల్లి: విద్యుత్తు మరమ్మతుల కారణంగా ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వి వేస్తున్నట్టు ఏ ఈ శాంత కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ ఉండని ప్రాంతాలు వోల్వో, వికాస్,అపర్ణ ఫీడర్స్ తర్వాత బాచుపల్లి సెక్షన్ ఎఫెక్టెడ్ ఏరియా మయూరి నగర్, రెడ్డి కాలనీ స్టేట్ కాలనీ,రేణుక ఎల్లమ్మ కాలనీ, మధువన్బార్ బ్యాక్ సైడ్ ,కౌసల్య కాలనీ కోకకోల చౌరస్తా,అపర్ణ ఇండస్ట్రీ.ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నాగారంలో బిఆర్ఎస్ ప్రచారం



తెలంగాణ వీణ, కీసర: మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ 9వ వార్డులో బిఆర్ఎస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం నాగారం మున్సిపాలిటీ 9వ వార్డులో విస్తృతంగా ఇంటింటికి ప్రచారంలో స్థానిక కౌన్సిలర్ కోమీరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ నంబర్స్ 235,236 లలో బూత్ కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో 9వ వార్డు జనరల్ సెక్రటరీ పైళ్ల మల్లారెడ్డి,భాగ్య నగర్ కాలనీ అధ్యక్షులు బీమా నాయక్,నర్సింహా,కిషన్ నాయక్,పంజలా నర్సింహా గౌడ్, వినోద్ కుమార్ గౌడ్,అంబటి వీరయ్య ,అంజయ్య,లక్ష్మి,కాట్రోత్ విజయ ,ముదావత్ విజయ ,లావణ్య, బ్రహ్మం,శ్రీనివాస్,మోహన్ ,జ్ఞానేశ్వరిరాజ్య లక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్ విజయం ఖాయం



తెలంగాణ వీణ ,కీసర : మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ను భారీమెజార్టీతో గెలిపించాలని దమ్మాయిగూడ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సుమేష్ కోరారు. మున్సిపల్ 11వ వార్డులోని మారుతీ నగర్ లో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సుమేష్ అధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు, సమర్థవంతంగా అమలు చేస్తారని, ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ ప్రచారం నిర్వహిస్తూ, హస్తం గుర్తుకు ఓటు వేసి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనాథ్, నగేష్, వెంకటేష్, శంకర్, రఘురామ్, శైలెందర్, గోపి తదితరులు పాల్గొన్నారు

## శ్రీధర్ బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం

తెలంగాణ వీణ, కమాన్ పూర్ మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ యువకులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సుమారు 50 మంది యువకులు కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు నాయకులు సయ్యద్ అన్వర్ మాజి కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పంచేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య నాయకులు జంగిల్ కనకయ్య అడబాల మల్లయ్య గోస్కుల కుమార్ ఇజ్జగిరి సదయ్య పిడుగు అర్జున్ సాజన్ అవునురి బాలు రంగం కనకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లోని ఐదు మున్సిపల్ డివిజన్లలో మెజారిటీ తథ్యం





### పెరుగుతున్న ప్రజాదరణకు బీఆర్ ఎస్ కార్యకర్తల కృషి కారణం.. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

తెలంగాణవీణ , సికింద్రాబాద్ : తెలంగాణా రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం హాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బుధవారం సితాఫలమండీ లో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించామని, కొన్ని పార్టీ లు కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజా వద్దకు వస్తున్నాయని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని అయిదు డివిజన్ల మధ్య మెజారిటి సాధించేందుకు పోటీలు నెలకొనడం తమ పార్టీ కార్యకర్తల ఆత్మ విశ్వాసానికి దర్పణమని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో పురోగమించిందని తెలిపారు. కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీత, నేతలు కరాటే రాజు, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మేడి బావి, ఇందిరానగర్ కాలనీ, బీదల బస్తీ, శ్రీనివాస్ నగర్, సీతారాం నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన పద్మారావు గౌడ్ కు విశేష స్పందన లభించిందింది.

#### కుల సంఘాల మద్దతు

సికింద్రాబాద్ లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ కుల సంఘాలు, స్థానిక సంస్థలు బేషరతుగా మద్దతు తెలుపుతున్నాయి. బౌద్ధనగర్ గంగాపుత్ర సంఘం సమావేశం మంగళ వారం రాత్రి వారసిగుడా లో జరిగింది. ఈ సమావేశంలో పద్మారావు గౌడ్ కు అనుకూలంగా ప్రతినిధులు తీర్మానించి ఆయనను ఘనంగా సత్కరించారు.

#### విశ్వ బ్రాహ్మణ సంఘం మద్దతు

గ్రేటర్ హైదరాబాద్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుల్లోజి అశోక్ చారి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్లబండి విష్ణు చారి ల నేతృత్వంలో సంఘం ప్రతినిధుల బృందం బుధవారం పద్మారావు గౌడ్ ను కలిసింది. తమ సంఘం పక్షాన బేషరతుగా మద్దతు తెలిపింది. తమ సంఘం కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు ఈ సందర్భంగా అందించారు. వారికి పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

#### మాలల మద్దతు

గ్రేటర్ హైదరాబాద్ మాల కులస్తుల జే.ఏ.సీ. ఛైర్మన్ ఉత్తమ్ సుమన్ నేతృత్వంలో నేతలు పద్మారావు గౌడ్ ను కలిసి తమ మద్దతును ప్రకటించారు. తెలంగాణా లో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులను ప్రోత్సహిస్తున్నందు నే తాము ఏకగ్రీవంగా మద్దతు తెలిపామని ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా వివిధ సమస్యలను ఎన్నికల తరువాత కొత్తగా మరోసారి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందున ఎన్నికల్లో పద్మారావు గౌడ్ విజయానికి కృషి చేస్తామని నేతలు పేర్కొన్నారు.






# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుస్థిర పాలన

### అచ్చంపేట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ

తెలంగాణ వీణ నాగర్ కర్నూల్ : అచ్చం పేట. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్లు, కరెంట్, ఇండ్లు రావని దుష్ప్రచారం చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం బల్మూర్ మండలం పోలేపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పుట్టకముందు నుండే పల్లెపల్లెకు కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ ప్రాజెక్టులు నిర్మించామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 24గంటల విద్యుత్‌ను వ్యవసాయ రంగానికి అందించడానికి పొందుపర్చామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, అభ్యర్థులు తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. మంగళవారం అచ్చంపేటలో నిర్వహించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతానికి సంబంధించిన ప్రధాన సమస్యలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వివరించామని అధికారంలోకి రాగానే అమలు చేద్దామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అచ్చంపేట మండలంలోని మన్నెవారిపల్లి వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, నక్కలగండి ప్రాజెక్టు ముంపు బాధిత రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేస్తామన్నారు. అచ్చంపేటలో ఇంజనీరింగ్ కళాశాల, వివిధ కోర్సులను ప్రవేశ పెట్టనున్నామన్నారు. బల్మూర్ మండలం జినుకుంట లెథర్‌పార్కును పునరుద్ధరించి ఉపాధి కల్పిస్తామన్నారు. లింగాలలో జూనియర్ కళాశాల, పోడుభూములకు పట్టాలిస్తామన్నారు. అంబటిపల్లిని మండలం కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఉప్పునుంతల మండలం ఉల్పర వద్ద హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు, వంగూరులో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేస్తామన్నారు. చారగొండలో శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 100కోట్లు వెచ్చించి ఆధునీకరణ చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్రాబాద్ మండలానికి చంద్రసాగర్ రిజర్వాయర్ నుండి సాగునీరు అందిస్తామన్నారు. ఆయుర్వేదిక్ కళాశాల, రిసెర్చ్‌సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. గీసుగండి వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి ఏర్పాటుతో పాటు, మద్దిమడుగు, కొల్లాపూర్ ప్రాంతానికి నేషనల్ హైవేను ఏర్పాటు చేస్తామన్నారు. వీటి ఏర్పాటు కోసమే రాజకీయం చేస్తున్నానని, అందరికి అందుబాటులో ఉంటానన్నారు. అహంకారం, అహంభావం, రౌడీయిజానికి దూరంగా ఉంటూ ప్రజా సేవను కొనసాగిస్తానన్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్న గువ్వల బాలరాజును అచ్చంపేట నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల జెడ్పీటీసీ సభ్యుడు అనంత ప్రతాప్‌రెడ్డి, నాయకులు తిప్పర్తి నర్సింహారెడ్డి, ఇంద్రారెడ్డి, రాజేందర్, వెంకట్‌రెడ్డి, నర్సింగరావు, యాదయ్య, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పద్మక్క మాట ప్రగతి బాట


### మెదక్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం
### అడుగడుగునా ఘన స్వాగతం పలికిన పట్టణ ప్రజలు
### ఆపదలో అండగా ఉంటా.
### ఆదరించి గెలిపించండి
### బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

తెలంగాణవీణ , మెదక్ : పదేళ్లగా మెదక్ పట్టణం ప్రగతి బాటన నడిపిస్తున్నా... ఈ ప్రాంత ఆడబిడ్డను... ప్రజల కష్టాసుఖాలు నాకు బాగా తెలుసు.. ఆపదలో అండగా నిలుస్తున్నా... పదేళ్ల చిన్న పిల్లోడు నుంచి వందేళ్ళ పెద్ద వాళ్ళ వరకు నన్ను అక్కా అని ఆప్యాయంగా పిలుస్తున్నారు. మీ ఇంటి ఆడపడుచు గా మరోసారి నన్ను ఆదరించి గెలిపించాలని మెదక్ టిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని 9,11,26,27 తదితర వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు తమ ఇంటి ఆడబిడ్డగా గౌరవిస్తూ ఇళ్లలో కి తీసుకువెళ్లి కుంకుమ, పసుపు అందజేశారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మెదక్ పట్టణం అభివృద్ధిలో ఎంత వెనుకబడిపోయిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మాత శిశు సంరక్షణ ఆస్పత్రి, రైల్వే, పట్టణంలో రోడ్ల విస్తరణ, మురుగు కాలువల నిర్మాణం తదితర పనులు చేపట్టినట్లు వివరించారు. పట్టణంలో వైద్య కళాశాల నిర్మాణం పనులకు శంకుస్థాపనచేసినట్లు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, రైతుబంధు రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. పేద ఇంటి ఆడపిల్లల పిల్లల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, గీతా, చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు. కాంగ్రెస్ వస్తే కష్టాల పాలవుతామని, రేవంత్ రెడ్డి పంటల సాగుకు మూడు గంటల కరెంటు చాలు అంటుండగా.. మరో నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధు నిలిపివేయాలని అంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు మేడి కళ్యాణి, జయశ్రీ,సుంకయ్య, సమియొద్దీన్,గడ్డమీద యశోద,శేకమ్మ,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్ మాజీ కౌన్సిలర్ చంద్రకళ, నాయకులు రాగి. అశోక్, లింగారెడ్డి,దుర్గాప్రసాద్, మధుసూదన్ రావు, శివరామకృష్ణ కొండ శ్రీనివాస్,జగదీశ్వర్,మధు జుబేర్, సంగ. శ్రీకాంత్ , ఫాజిల్ పాపయ్య, కిరణ్, ప్రసాద్, అరవింద్, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఆ వాస్తవాన్ని అంగీకరించాల్సిందే

## మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్



అత్యుత్తమ జట్టుకు ప్రపంచకప్ దక్కలేదన్న టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ సహా పలువురు చేసిన వాదనను మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ కొట్టిపడేశాడు. వారి వాదనతో తాను ఏకీభవించబోనని తేల్చి చెప్పాడు. అత్యుత్తమ జట్టే విశ్వవిజేతగా నిలిచిందని, ఇందులో ఎలాంటి సందేహమూ లేదని తేల్చి చెప్పాడు. అత్యుత్తమ జట్టు ప్రపంచ కప్ గెలవలేదని కొందరు చేసిన వ్యాఖ్యలు తన చెవిన పడ్డాయన్న గంభీర్.. నిజాయతీగా చెప్పాలంటే అత్యుత్తమ జట్టే జగజ్జేతగా నిలిచిందన్నాడు. భారత జట్టు వరుసగా పది మ్యాచులు గెలిచి ఫైనల్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిందని, కానీ ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచుల్లో ఓడినా ఆ తర్వాత వరుసగా 8 మ్యాచుల్లో విజయం సాధించిందన్నాడు. టీమిండియా వరుసగా 10 మ్యాచుల్లో గెలిచినా అసలు మ్యాచ్‌లో పేలవంగా ఆడిందన్నాడు. లీగ్ దశలో ఏ స్థానంలో ఉన్నామన్నది ముఖ్యం కాదన్నాడు. అత్యుత్తమ జట్టే ప్రపంచకప్‌ను సొంతం చేసుకుందన్న వాస్తవాన్ని అంగీకరించాలని గంభీర్ సూచించాడు.



# ఇలా చేయకండి ప్లీజ్

## హర్భజన్ సింగ్



వరల్డ్ కప్ 2023 ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి అనంతరం ఆస్ట్రేలియా ఆటగాళ్ల కుటుంబ సభ్యులను ట్రోలింగ్ చేయడాన్ని భారత మాజీ దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఖండించాడు. ఆసీస్ ఆటగాళ్ల కుటుంబ సభ్యులపై ట్రోలింగ్‌కు సంబంధించి వస్తున్న రిపోర్టులు అవమానకరమైనవని పేర్కొన్నాడు. ''టీమిండియా బాగా ఆడింది. అయితే ఫైనల్‌లో మెరుగైన ఆటతీరు ప్రదర్శించిన ఆస్ట్రేలియా గెలిచింది. అది అంతవరకే. క్రికెటర్లు, వారి కుటుంబాలపై ట్రోల్ ఎందుకు? దయచేసి క్రికెట్ అభిమానులు అందరూ అలాంటి ప్రవర్తన ఆపాలని అభ్యర్థిస్తున్నాను. వివేకం, గౌరవం చాలా ముఖ్యమైనవి'' అని హర్భజన్ 'ఎక్స్' వేదికగా స్పందించాడు.కాగా వరల్డ్ కప్2023 ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి అనంతరం ఆస్ట్రేలియా కుటుంబ సభ్యులపై భారత క్రికెట్ ఫ్యాన్స్ ట్రోలింగ్‌కు దిగారు. ఇన్‌స్టాగ్రామ్, 'ఎక్స్'తోపాటు పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై అవమానకర రీతిలో పోస్టులు పెట్టారు. ముఖ్యంగా గ్లెన్ మాక్స్‌వెల్ భార్య వినీ రామన్, సెంచరీ హీరో ట్రావిస్ హెడ్ భార్య జెస్సికా డేవిస్‌తో పాటు పలువురు ఆటగాళ్ల కుటుంబ సభ్యులను ట్రోల్ చేశారు. అసహ్యకరమైన, అవమానపరిచే రీతిలో కామెంట్‌లు పెట్టారు. ఇలా పోస్టులు పెట్టడం విమర్శలపాలైంది. దీంతో హర్భజన్ సింగ్ స్పందించాడు.



# టీమిండియాతో ప్రధాని మోదీ 'పెప్‌టాక్'.. విరుచుకుపడుతున్న విపక్షాలు

అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు ఓటమి పాలై రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. లీగ్ దశ నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకున్న జట్టు ఒకే ఒక్క ఓటమితో ట్రోఫీని చేజార్చుకుంది. ఓటమి అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ టీమిండియా డ్రెస్సింగ్ రూములోకి వెళ్లి ఆటగాళ్లలో ధైర్యం నూరిపోసి, స్ఫూర్తి నింపే ప్రయత్నం (పెప్‌టాక్) చేశారు. ఇప్పుడీ పెప్‌టాక్‌పై విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓటమిని జీర్ణించుకోలేని ఆటగాళ్లు అసౌకర్యంగా కనిపిస్తుంటే ప్రధాని మోదీ తగుదునమ్మా అంటూ కెమెరాతో వారి డ్రెస్సింగ్ రూములోకి వెళ్లి 'పెప్‌టాక్' చేశారంటూ ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు. అంతేకాదు, కావాలంటే మీకు ఇష్టమున్నంత వరకు ఈ ట్వీట్‌ను ట్రోల్ చేసుకోవచ్చంటూ ట్రోలర్స్‌ను ఉద్దేశించి సూచించారు. –5 టీఎంసీ నాయకుడు, 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన కీర్తి ఆజాద్ కూడా మోదీ పెప్‌టాక్‌ను తప్పు బట్టారు. డ్రెస్సింగ్ రూము అనేది ఏ జట్టుకైనా చాలా పవిత్ర స్థలమని, ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ తప్ప ఐసీసీ మరెవరినీ దాంట్లోకి అనుమతించదని పేర్కొన్నా రు. ఆటగాళ్లను ఓదార్చాలనుకుంటే మోదీ డ్రెస్సింగ్ రూమ్ బయట ప్రైవేట్ విజిటర్స్ ఏరియాలోనే ఆ పనిచేసి ఉండొ చ్చన్నారు. ఈ విషయాన్ని తాను రాజకీయ నాయకుడిలా కాకుండా ఓ ఆటగాడిగా చెబుతున్నట్టు పేర్కొన్నారు. తాను టాయిలెట్‌లో ఉండగానో, బెడ్రూములో ఉన్నప్పుడో, డ్రెస్సింగ్ రూములో ఉన్నప్పుడో తన మద్దతుదారులను మోదీ అనుమతిస్తారా? అని ప్రశ్నించారు.

# వన్డే, టీ20ల్లో కొత్త రూల్

వైట్‌బాల్ క్రికెట్‌ను పరుగులు పెట్టించేందుకు ఐసీసీ మరిన్ని కొత్త నిబంధనలు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా 'స్టాప్ క్లాక్' పద్ధతిని ప్రవేశపెడుతోంది. డిసెంబరు నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు పురుషుల వన్డే, టీ20 క్రికెట్‌లో తొలుత పరీక్షించనుంది. అహ్మదాబాద్‌లో నిన్న జరిగిన ఐసీసీ బోర్డ్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓవర్ల మధ్యలో సమయాన్ని నియంత్రించేందుకు ఈ 'స్టాప్‌క్లాక్' పద్ధతిని ఉపయోగిస్తారు. ఓవర్ పూర్తయిన తర్వాత 60 సెకన్లలో మరో ఓవర్ వేసేందుకు జట్టు సిద్ధంగా లేకుంటే దానిని పరిగణనలోకి తీసుకుంటారు. అలా మూడుసార్లు జరిగితే 5 పరుగుల పెనాల్టీ విధిస్తారు. ఇటీవల ముగిసిన ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయం తీవ్ర వివాదాస్పదమైంది. శ్రీలంక బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ ఆలస్యంగా క్రీజులోకి వచ్చాడన్న బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబల్ హసన్ ఫిర్యాదుతో మాథ్యూస్‌ను 'టైమ్డ్ అవుట్'గా ప్రకటించడం దుమారం రేపింది. టైమ్డ్ అవుట్‌పై విమర్శలు వెల్లువెత్తినప్పటికీ మరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) ఐసీసీ అంపైర్లవైపే నిలిచింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు బౌలింగ్ వైపు కూడా నిబంధనలు తీసుకొచ్చింది. తొలుత ప్రయోగాత్మకంగా 'స్టాప్‌క్లాక్' విధానాన్ని ప్రవేశపెట్టి ఆపై పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఐసీసీ నిర్ణయించింది.



## హాకీ జాతీయ శిక్షణ శిబిరాని

# ఆంధ్రా అమ్మాయి

వచ్చే నెలలో జరిగే ఐదు దేశాల హాకీ టోర్నమెంట్ కు సన్నాహాల్లో భాగంగా హాకీ ఇండియా బుధవారం నుంచి డిశంబరు 10 వరకు బెంగళూరు లో జాతీయ శిక్షణ శిబిరం నిర్వహించింది. 34 మందతో కూడిన బృందంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన గోల్ కీపర్ ఇతిమరపు రజని కూడా చోటు దక్కించుకుంది. ఐదు దేశాల హాకీ టోర్నీలో భారత్ తో పాటు ఐర్లాండ్, జర్మనీ, బెల్జియం, స్పెయిన్ జట్లు బరిలో ఉన్నాయి. ఈ టోర్నీ తర్వాత భారత్ జనవరిలో స్వదేశంలో జరిగే పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీలో పోటీపడుతుంది.



## హసన్ రాజా మాజీ క్రికెటర్ అంటే

# నమ్మలేకపోతున్నా: షమీ

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ హసన్ రాజాకు భారత పేసర్ మహ్మద్ షమీ కౌంటర్ ఇచ్చాడు. మ్యాచ్ లో జట్లకు బంతులను ఎలా కేటాయిస్తారనే విషయం కూడా హసన్ కు తెలియదని ఎద్దేవా చేశాడు. ఈ చిన్న విషయం కూడా తెలియని వ్యక్తి పాక్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారంటే నమ్మలేకపోతున్నానని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇలాగే మాట్లాడితే హసన్ ను చూసి జనాలు నవ్వుకుంటారని చెప్పాడు. వరల్డ్ కప్ మ్యాచ్ లలో భారత జట్టుకు ఐసీసీ వేరే సెట్ బంతులను అందించిందని హసన్ రాజా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీనిపై పాక్ జట్టు మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ కూడా స్పందించాడు. హసన్ వ్యాఖ్యలను ఖండిస్తూ.. మ్యాచ్ లలో జట్లకు బంతులను కేటాయించే విధానం, బౌలర్లు వాటిని ఎంచుకునే తీరుపై వివరణ ఇచ్చాడు. తాజాగా మహ్మద్ షమీ కూడా హసన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు.ప్రపంచ కప్ లో భాగంగా తాను ఆడిన మొదటి మ్యాచ్ లో ఐదు వికెట్లు, రెండో మ్యాచ్ లో నాలుగు, ఆ తర్వాతి మ్యాచ్ లో ఐదు వికెట్లు తీసినట్లు షమీ వివరించాడు. దీనిని పాకిస్థాన్ కు చెందిన కొంతమంది ఆటగాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించాడు. బంతి రంగుపై, ఐసీసీ తీరుపై హసన్ చేసిన ఆరోపణలు అర్థరహితమని కొట్టి పారేశాడు. హసన్ రాజా తన ఆలోచనలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని షమీ సూచించాడు.





# సౌండ్ పార్టీలో తండ్రీకొడుకుల కామెడీ ఎంటర్టైన్



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం`1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సన్నీ మీడియా మిత్రులతో ఇలా మాట్లాడారు. ''బిగ్ బాస్ తర్వాత నేను చేసిన ప్రాజెక్టుల్లో బెస్ట్ ప్రాజెక్టు సౌండ్ పార్టీ. ఈ సినిమా కోసం 100% ఎఫెక్ట్ పెట్టాను. తండ్రి కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్షిప్ బాండిరగ్ ను ఫన్నీ వేలో చూపించాం. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏం చేశారనేది.. ఏం చేయకూడదనేది ఇందులో చూపించాం. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ ఇది.ఇందులో బిట్ కాయిన్ కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈ సినిమాకు దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు. నిర్మాతలు కొత్తవారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంజయ్ స్క్రిప్ట్ ఏదైతే రాశారో అదే తెరపై వచ్చేలా తీశాడు. సినిమాలో పెద్ద సర్ప్రైజ్ కూడా ఉంటుంది. జయ శంకర్ గారు ప్రెజెంటర్ గా ఈ సినిమాకు చాలా హెల్ప్ చేశారు. హ్రితిక శ్రీనివాస్ .. ఆమని గారి మేనకోడలు అని నాకు షూటింగ్ టైంలో తెలియదు. తర్వాత తెలిసి షాక్ అయ్యాను. ఆమె చాలా డౌటు ఎర్త్. చాలా డెడికేటెడ్ గా నటించింది. హీరోయిన్ గా మంచి పేరు తెచ్చుకుంటుంది. శివన్నారాయణ గారిని చూస్తే ఎవరికైనా ఇప్పటికీ అమృతం సీరియల్ గుర్తొస్తుంది. ఆయన నేను తండ్రి కొడుకులుగా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తాం. కుబేర్ కుమార్ గా ఆయన నటన ఆకట్టుకుంటుంది.

చిన్న చిన్న పంచులతో నేచురల్ కామెడీ బాగా పండిరది. గతంలో చేసిన తప్పులను చేయకుండా జాగ్రత్తగా ఈ చిత్రాన్ని పూర్తి చేశాను. వెన్నెల కిషోర్ గారు ఈ చిత్రానికి వాయిస్ ఓవర్ ఇచ్చి సపోర్ట్ చేస్తే.. నాని అన్న కూడా ప్రమోషన్స్ విషయం లో సపోర్ట్ గా నిలిచారు. సెన్సార్ సభ్యులు కూడా ఈ సినిమా చూసి చాలా నవ్వుకున్నామని చెప్పారు. బాగా ఎంజాయ్ చేశాం అని చెప్పి మమ్మల్ని అభినందించడం మా టీమ్ అందరికీ ఆనందాన్ని ఇచ్చింది. యూఎస్ లో ప్రీమియర్ వేస్తే వందకు వంద మార్కులు వేశారు. సినిమా చూసిన ఎవరు డిసప్పాయింట్ అవ్వరు. కామెడీ జానర్ అంటే నాకు చాలా ఇష్టం. ఇంతకుముందు కొన్ని కామెడీ సినిమాలు చేసినా అవి వర్కౌట్ అవ్వలేదు. ఎక్కడ పోగొట్టుకుంది అక్కడే రా బట్టుకోవాలనే ఫార్ములాతో తిరిగి ఈ సినిమాతో హిట్ కొట్టాలనుకుంటున్న.ఎన్నికల సమయంలో వాస్తున్న మా సౌండ్ పార్టీకి అన్ని పార్టీల మద్దతు ఉంటుంది. ప్రస్తుతానికి ఏ సినిమా చేయడం లేదు. ఈ సినిమా పూర్తయ్యాకే వేరొకటి మొదలుపెడదాం అనుకుంటున్నా. ఎక్స్పరిమెంటల్ క్యారెక్టర్ చేసి ప్రేక్షకులకు మరింత దగ్గర అవ్వాలనుకుంటున్నా''.

శివన్నారాయణ, అలీ, సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వి, 'మిర్చి' ప్రియ, మాణిక్ రెడ్డి, అశోక్ కుమార్, కాదంబరి కిరణ్, 'జెమిని' సురేష్, భువన్ సాలూరు, 'ఐ డ్రీమ్' అంజలి, ఇంటూరి వాసు, చలాకి చంటి, ప్రేమ్ సాగర్, ఆర్.జె. హేమంత్, శశాంక్ మౌళి, త్రినాధ్, కృష్ణ తేజ తదితరులు నటిస్తోన్న ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : శ్రీనివాస్ రెడ్డి, ఎడిటర్ : జి. అవినాష్ సంగీతం: మోహిత్ రెహమానిక్ ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్ కో `రైటర్స్ : పటేల్ నందుర్క, సుందర్ పాలుట్ల లిరిక్స్ : పూర్ణ చారి చీఫ్ కో`డైరెక్టర్ : చిన్న కో`డైరెక్టర్ : బి. సంతోష్ కృష్ణ Ñ అసోసియేట్ డైరెక్టర్స్ : యశ్వంత్ వలబోజు, కృష్ణ చైతన్య. టి అసిస్టెంట్ డైరెక్టర్స్ : యష్, దిలీప్ కుమార్ రాజు, యువన్ ఫణీంద్ర. యస్ Ñ పి. ఆర్. ఓ. : జీ కె మీడియా లైన్ ప్రొడ్యూసర్ : శివకాంత్ వంగ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : భువన్ సాలూరు. నిర్మాతలు : రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర సమర్పణ : జయశంకర్ రచన `దర్శకత్వం : సంజయ్ శేరి.




# స్టార్ స్పోర్ట్స్ 'ఇండియా కి హర్ సాన్స్ మే కబడ్డీ'ని ప్రారంభం

ముంబై, 21 నవంబర్ 2023: భారతదేశం యొక్క అత్యంత ఎలక్ట్రిఫైయింగ్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్ (ఖఐఒ) కు కౌంట్డౌన్ ప్రారంభమైంది, లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ అయిన స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ల్యాండ్మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. 'ఇండియా కి హర్ సాన్స్ మే కబడ్డీ' పేరుతో ప్రచార చిత్రం, కబడ్డీ క్రీడపై యాజమాన్యం మరియు వారి స్థానిక జట్లకు అభిమానుల హృదయాలలో ఉత్సహాన్ని ఉప్పొంగించడానికి కృషి చేస్తుంది. ఇది కబడ్డీ అభిరుచి యొక్క సాధారణ బ్యానర్ క్రింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు మరియు అభిమానులు డిసెంబరు 2 నుండి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచ్చు, ప్రతి రోజు రాత్రి 8 (ఎెూ) నుండి యాక్షన్`ప్యాక్డ్ సాయంత్రం ఉంటుంది. ఖఐఒ యొక్క 10వ సీజన్ కోసం స్టార్ స్పోర్ట్స్ ప్రచారంలో బాలీవుడ్, టాలీవుడ్ మరియు శాండల్వుడ్లకు చెందిన త్రయం తారలను మీ ముందుకు తీసుకొస్తుంది, ఇది వెండితెర గ్లామర్ యొక్క సామరస్య సమ్మేళనం మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మకమైన క్రీడ యొక్క పటిష్టతను సూచిస్తుంది. ఈ సూపర్స్టార్లతో కూడిన చఃజీబిబిశ్రీవూటఃతీవజీబిష్త్రబ యొక్క పోస్టర్లు దేశవ్యాప్తంగా విపరీతమైన ఉత్సాహాన్ని సృష్టించాయి, ఈ సూపర్స్టార్ త్రయం నటించిన చిత్రం గురించి మరిన్ని వివరాల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'బ్యాటిల్ ఆఫ్ బ్రీత్స్'ను జయించాలనే తపనతో ప్రతి సూపర్స్టార్ వారి తెగలకు మార్గనిర్దేశం చేయడంతో బ్రాడ్కాస్టర్ ఆకర్షణీయమైన పీరియడ్ డ్రామా ప్రోమోను రూపొందించారు `కబడ్డీ యొక్క సారాంశాన్ని గొప్ప నిష్పత్తుల కథనంతో సజావుగా పెనవేసారు. కథా ప్రవాహాన్ని సంపూర్ణంగా పూర్తి చేసే ఆకట్టుకునే సౌండ్ట్రాక్తో పాటు, ప్రచార చిత్రం ప్రేక్షకులకు దృశ్య మరియు శ్రవణ ట్రీట్, ప్రో కబడ్డీ లీగ్ యొక్క థ్రిల్లింగ్ సీజన్ 10కి వేదికగా నిలిచింది.

ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10లో సౌత్ సూపర్ స్టార్ కిచ్చా సుదీప్ మాట్లాడుతూ, ''కబడ్డీలో శక్తి, ధైర్యం, సంకల్పం మరియు సంపూర్ణ అభిరుచి యొక్క సమ్మేళనం నాకు బాగా ప్రతిధ్వనిస్తుంది. మేము ప్రో కబడ్డీ 10వ సీజన్కు సిద్ధమవుతున్నప్పుడు, ఈ భావోద్వేగంతో కూడిన ప్రయాణంలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఖఐఒ, దాని సహజ నైపుణ్యం, మన దేశం యొక్క స్ఫూర్తికి అద్దం పడుతుంది, అథ్లెట్లతో ఇది శ్వాసల యుద్ధంలో అన్నింటినీ లైన్లో ఉంచుతుంది. ఎద్దుల సద్గుణాల నుండి ప్రేరణ పొందడం అనేది శక్తి మరియు సంకల్పానికి పర్యాయ పదం, నేను కూడా 'కన్నడిగ కి హర్ సాన్స్ మే కబడ్డీ'ని సజీవంగా తీసుకురావడానికి ఉత్సాహంగా ఉన్నాను. ఈ సెంటిమెంట్ కర్ణాటక స్ఫూర్తిని ప్రతిబింబించడమే కాకుండా కన్నడిగ సమాజం యొక్క తిరుగులేని మద్దతు మరియు తిరుగులేని స్ఫూర్తికి నివాళులర్పిస్తుంది, ఇది గౌరవనీయమైన ఎద్దులు మూర్తీభవించిన స్థితిస్థాపకత మరియు ధైర్యానికి అద్దం పడుతుంది.

ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10లో టాలీవుడ్ సూపర్ స్టార్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ''ప్రతి భారతీయుడి హృదయాల్లో కబడ్డీకి ప్రత్యేక స్థానం ఉంది, ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 కోసం ఈ సినిమా ప్రయాణంలో భాగం కావడం ప్రత్యేకమైనది. కబడ్డీ అథ్లెట్లతో ప్రతిధ్వనించే శారీరక మరియు మానసిక శక్తిని ప్రతిధ్వనిస్తూ, కబడ్డీ యొక్క సారాంశంతో ప్రతి శ్వాసను ప్రతిధ్వనించేలా చేస్తున్నప్పుడు, మనమంతా ఒక తెగగా కలిసి ఉందాం. 'తెలుగువారి కి హర్ సాన్స్ మే కబడ్డీ' అనేది ఈ ప్రాంతంలో కబడ్డీ ప్రాతినిధ్యం వహిస్తున్న శక్తి, సంకల్పం మరియు స్ఫూర్తిని స్వీకరించడానికి పిలుపునిచ్చి, దానిని మన సాంస్కృతిక గుర్తింపు యొక్క ఆకృతిలో భాగం చేసింది.''




ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 నాలుగు సంవత్సరాల విరామం తర్వాత మొత్తం 12 ఫ్రాంచైజీల సొంత నగరాలకు తిరిగి వచ్చినందున, భావోద్వేగంతో కూడిన దృశ్యం కోసం వేదిక సిద్ధమైంది, ఇది క్రషింగ్ టాకిల్స్ మరియు గురుత్వాకర్షణ`ధిక్కరించే రైడ్లను మాత్రమే కాకుండా అభిమానుల సంతోషానికి కూడా హామీ ఇస్తుంది. మునుపెన్నడూ లేని విధంగా ఉత్సాహం. ఆటగాళ్ళు మ్యాట్ మీద తమ సర్వస్వాన్ని ఒడ్డి అసమానమైన ఉత్సాహం కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి మరియు అభిమానులు, జట్టు రంగులు ధరించి, వేదికలను అభిరుచి యొక్క జ్యోతిగా మారుస్తారు. నిరీక్షణ స్పష్టంగా ఉంది, 2023 డిసెంబర్ 2వ తేదీ నుండి భారతదేశం యొక్క సొంత ఆట యొక్క హృదయాలను కదిలించే ప్రయాణాన్ని ఏకం చేయడానికి, ఉత్సాహపరిచేందుకు మరియు వేడుక జరుపుకోవడానికి ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 ప్రచార చిత్రం అభిమానులకు అంతిమ ర్యాలీగా ఉపయోగపడుతుంది. ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10లో టాలీవుడ్ సూపర్ స్టార్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ''ప్రతి భారతీయుడి హృదయాల్లో కబడ్డీకి ప్రత్యేక స్థానం ఉంది, ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 కోసం ఈ సినిమా ప్రయాణంలో భాగం కావడం ప్రత్యేకమైనది. కబడ్డీ అథ్లెట్లతో ప్రతిధ్వనించే శారీరక మరియు మానసిక శక్తిని ప్రతిధ్వనిస్తూ, కబడ్డీ యొక్క సారాంశంతో ప్రతి శ్వాసను ప్రతిధ్వనించేలా చేస్తున్నప్పుడు, మనమంతా ఒక తెగగా కలిసి ఉందాం. 'తెలుగువారి కి హర్ సాన్స్ మే కబడ్డీ' అనేది ఈ ప్రాంతంలో కబడ్డీ ప్రాతినిధ్యం వహిస్తున్న శక్తి, సంకల్పం మరియు స్ఫూర్తిని స్వీకరించడానికి పిలుపునిచ్చి, దానిని మన సాంస్కృతిక గుర్తింపు యొక్క ఆకృతిలో భాగం చేసింది.''




# తండేల్ ఫస్ట్ లుక్ విడుదల




యువ సామ్రాట్ నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటిల క్రేజీ ప్రాజెక్ట్ చఔఅ23 గీతా ఆర్ట్స్ బ్యానర్పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మాణంలో డిసెంబర్లో ప్రారంభం కానుంది. వెర్సటైల్ యాక్టర్ నాగ చైతన్య, కార్తికేయ 2తో పాన్ ఇండియా బ్లాక్బస్టర్ను అందించిన దర్శకుడు చందూ మొండేటి, అనేక హిట్స్ ని అందించిన ఇండియా లీడిరగ్ ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ కలసి చేస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. మునుపెన్నడూ చూడని అవతార్లో కనిపించనున్న నాగ చైతన్యకు చఔఅ23 హయ్యస్ట్ బడ్జెట్ మూవీ. రేపు నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకోనున్నారు. అతని పుట్టినరోజుకు ఒక రోజు ముందు మేకర్స్ పెద్ద ట్రీట్ అందించారు. చఔఅ23కు 'తండేల్' అనే పవర్ ఫుల్ టైటిల్ ని అనౌన్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని లాంచ్ చేసారు మేకర్స్.'తండేల్' అంటే శక్తివంతమైన, ఆకర్షణీయమైన, ఏకాగ్రత అని అర్ధం. ఒక వ్యక్తికి నిజమైన ప్యాషన్ వుంటే దాని కోసం ఏదైనా చేయగల సంకల్పం వుండటం.నాగ చైతన్య ఈ చిత్రంలో మత్స్యకారునిగా నటించడానికి బీస్ట్ మోడ్కి మారారు. కండలు తిరిగి దేహం కోసం గత కొన్ని నెలలుగా చాలా హార్ట్ వర్క్ చేశారు. ఫస్ట్ లుక్ లో పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపించారు. చేతిలో ఓర్తో పడవపై కూర్చున్న నాగ చైతన్య ఫస్ట్లుక్ పోస్టర్లో కండలు తిరిగిన దేహంతో ఇంటెన్స్ లుక్ లో కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లానే ఆకట్టుకునేలా ఉంది. సినిమా ఇంకా సెట్పైకి వెళ్లనప్పటికీ, ఫస్ట్ లుక్ సినిమాపై చాలా ఆసక్తిని కలిగిస్తుంది. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందనున్న ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం ఒరిజినల్ లొకేషన్లలోనే జరగనుంది. ఈ చిత్రంలో నాగ చైతన్యకు జోడిగా సాయి పల్లవి నటిస్తున్నారు. సూపర్హిట్ 'లవ్ స్టోరీ' తర్వాత ఇది వారి రెండవ చిత్రం. 'తండేల్' కూడా పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ. అత్యున్నత సాంకేతిక నిపుణులను ఈ చిత్రానికి పని చేస్తున్నారు. కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉన్నందున, జాతీయ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తన సౌండ్ట్రాక్లు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు. విజువల్ వండర్ ని అందించడానికి షామ్దత్ కెమెరామ్యాన్ గా పని చేస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ప్రీ`ప్రొడక్షన్ పనులకి నిర్మాతలు మంచి బడ్జెట్ను వెచ్చించి అద్భుతంగా ప్రీప్రొడక్షన్ వర్క్ చేశారు. డిసెంబర్లో రెగ్యులర్ షూట్ ప్రారంభమవుతుంది.

తారాగణం: నాగ చైతన్య, సాయి పల్లవి




# కోట బొమ్మాళి పీఎస్' పొలిటికల్ సెటైర్ కాదు



రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా హీరో శ్రీకాంత్ మీడియా మిత్రులతో ముచ్చటించారు. ''ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. ఎక్కడైనా పోలీసులు క్రిమినల్స్ ని చేజ్ చేసి పట్టుకుంటారు. కానీ ఇందులో పోలీస్ చేజెస్ పోలీస్ కథ. పొలిటిషన్స్ పోలీసులను ఎలా వాడుకుంటారు? దానివల్ల పోలీసులకు ఎదురైన ఇబ్బందులు ఏమిటి అనేది మెయిన్ కాన్సెప్ట్. ఓటు బ్యాంకింగ్ కోసం కులాలను మతాలను రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకుంటారు అనేది ఇందులో స్పష్టంగా చూపించారు. సిస్టమ్ లో జరిగేది మాత్రమే చూపించారు.. కానీ పొలిటికల్ గా ఎలాంటి సెటైర్ ఉండదు. దర్శకుడు తేజ ఈ సబ్జెక్టును బాగా డీల్ చేశాడు.తను కథ చెబుతున్నప్పుడే థ్రిల్ అయ్యాను. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది. స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా ఎక్సైటింగ్ గా ఉంటుంది. సినిమా ఎక్కడ బోర్ కొట్టనివ్వదు. హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ పాత్రలో నేను నటించాను. దీనికోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడా నేర్చుకున్న. నేను రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్.. మా ముగ్గురి పాత్రల మధ్య కథ తిరుగుతుంటుంది. వరలక్ష్మి శరత్ కుమార్ మా పై ఆఫీసర్ గా ఉండి.. మమ్మల్ని పట్టుకోవడానికి చూస్తారు. వరలక్ష్మి వేసే ఎత్తులకు నేను పైఎత్తులు వేస్తూ ఉంటాను. అంతముందు నేను చేసిన సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్.. సాంగ్స్ ఫైట్స్ అన్ని ఉంటాయి.. ఇందులో చక్కటి ఫ్యామిలీ డ్రామా కూడా ఉంటుంది. మిడిల్ క్లాస్ కానిస్టేబుల్ ఇంట్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంతయో అనేది ఉంటుంది. మలయాళం లో సూపర్ హిట్ అయిన నయట్టు చిత్రానికి ఇది రీమేక్ అయినా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చాలా మార్పులు చేశారు. ఈ మధ్య కాలంలో నేను చేసిన ఫుల్ లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ క్యారెక్టర్ ఇది. పర్ఫార్మెన్స్ కి చాలా స్కోప్ ఉన్న పాత్ర పోషించాను. ఒరిజినల్ గా పోలీస్ ఎలా ఉంటారు.. వాళ్ళ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో.. నా పర్ఫామెన్స్ లెవెల్ కూడా అలాగే ఉంటుంది. టెక్నికల్ డిపార్ట్మెంట్ అంతా యంగ్ బ్యాచ్. చాలా స్ట్రాంగ్ గా దీన్ని రూపొందించారు. డైరెక్షన్ డిపార్ట్మెంట్, కెమెరా డిపార్ట్మెంట్, ఎడిటింగ్ సహా అందరూ.. ప్యాషన్ తో వర్క్ చేశారు. అరకు వ్యాలీ లో ఎక్కువ భాగం షూట్. నైట్ టైం అడవిలో చెప్పులు లేకుండా పరిగెత్తడం, చేజింగ్ సీన్స్ కోసం చాలా కష్టపడ్డాం.

ఇంతకుముందు చాలా సినిమాలు చేశాను కానీ ఇందులో చూసిన లొకేషన్స్ ని ఎక్కడ చూడలేదు. పాడేరు ప్రాంతలో బాగా డెప్త్ కి వెళ్లిపోయి మరీ షూట్ చేశాం. నాకు ఇది డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ లాంటిది.లింగిడి లింగిడి సాంగ్ రిలీజ్ అయిన తర్వాత సినిమాపై బజ్ బాగా పెరిగింది. సినిమా కూడా సక్సెస్ అవుతుందనే కాన్ఫిడెన్స్ మా అందరిలో ఉంది. ఏ ఆర్టిస్ట్ కి అయినా సిన్సియారిటీ ముఖ్యమని రాహుల్ కి, శివానికి చెప్పేవాడిని. రాహుల్ చాలా డౌన్ టు ఎర్త్ పర్సన్. తనను చూస్తే నా బిగినింగ్ డేస్ లో నన్ను నేను చూసుకున్నట్టు ఉంటుంది. మన తెలుగు అమ్మాయి శివాని కూడా మంచి మంచి క్యారెక్టర్లు చేస్తుంది. రాజకీయ నాయకుడిగా మురళీ శర్మ పోషించిన పాత్ర కీలకంగా ఉంటుంది. ఇందులో పాత్రతో పాటు, డైలాగ్స్ ఎమోషన్స్ అన్ని చాలా నేచురల్ గా ఉంటాయి. ఈ సినిమా కోసం నేను కూడా ఈగరగా వెయిట్ చేస్తున్నా. ప్రొడ్యూసర్స్ బన్నీ వాసు, విద్య చాలా క్లారిటీగా దీన్ని రూపొందించారు.ప్రస్తుతం రామ్ చరణ్ తో గేమ్ చేంజర్, ఎన్టీఆర్ తో దేవర చిత్రాలతో పాటు మోహన్ లాల్, మా అబ్బాయి రోషన్ నటిస్తున్న చిత్రంలోను కీలకపాత్ర పోషిస్తున్నా''. తారాగణం: శ్రీకాంత్ మేక, వరలక్ష్మి శరత్కుమార్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ మరియు అనేక ఇతర ప్రముఖ నటీనటులు

తెలంగాణ వీణ
తెలంగాణ పాలిటిక్స్ 2023
08
గురువారం, 23,11,2023



## ప్రిసైడిరగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**ఈవీఎంలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి**
**అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్**



తెలంగాణ వీణ, నాగర్ కర్నూల్ : ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడిరగ్ అధికారుల (పీఓల)దేనని అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించబడిన ప్రిసైడిరగ్ అధికారులు, సహాయ ప్రిసైడిరగ్ అధికారులకు నిర్వహిస్తున్న రెండోవ విడత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వహించగలరని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్‌లను తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు. పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి తీసుకువెళ్లే ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని రిపోర్ట్ చేయాలని సూచించారు. పివో, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత సెక్టర్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, పదరా తాహసిల్దార్ తబిత, తహసీల్దార్ బల్మూర్ సలీముద్దీన్, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, శ్రీకాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పర్యవేక్షించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



తెలంగాణ వీణ, నాగర్ కర్నూల్ : జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోలింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్ కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజకీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు కూడా పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటింగ్ ప్రక్రియను పోలీస్ భద్రతతో, పూర్తిగా వీడియో కవరేజ్ చేస్తున్నట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కూడా రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ ఉన్న శిరీష బర్రెలక్క కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జరిగిన ఘటనను ఆధారం చేసుకుని శిరీష కు భద్రతను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ రాజకీయ పార్టీల నుండి వెంకటయ్య, శివశంకర్, బాలకృష్ణ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

**ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు**
**స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



తెలంగాణ వీణ, జగిత్యాల : శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణం లో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నీ ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎస్పీ తో పాటు డి.ఎస్.పి రవీంద్ర రెడ్డి, మెట్ పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్.ఐ లు ఉమసాగర్ పాల్గొన్నారు.

# కేటీఆర్ నీకెంత కండకావరం?

**ఉద్యోగాలడిగితే? దూషిస్తావా?**
**నిరుద్యోగ యువకులారా?. బీఆర్ఎస్ ను ఓడిరచి గుణపాఠం చెప్పండి**
**గంగుల?మనిద్దరి ఆస్తులను ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా?**
**మీవి భూకబ్జాల భాగోతం?**
**నాది పోరాటాల చరిత్ర**
**కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కమార్ వ్యాఖ్యలు**






తెలంగాణ వీణ, కరీంనగర్ : కేటీఆర్ కు కండ కావరం తలకెక్కింది. నిరుద్యోగులు ఉద్యోగాలెందుకివ్వడం లేదని నిరసన తెలిపితే? తప్పు చేశానని చెంపలేసుకోవాల్సిన కేటీఆర్ చెత్త నాకొడుకుల్లారా? సన్నాసుల్లారా.. అంటూ బూతులు తిడుతున్నాడు.. ఆయనకు అహంకారం ఎక్కువైంది. తెలంగాణ యువకులారా? బీఆర్ఎస్ కు ఓడిరచి గుణపాఠం చెప్పి యువకుల సత్తా చాటండి'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేసీఆర్?. నీకేమో వంద గదుల ప్రగతి భవన్ కావాలే? నిలువ నీడలేని పేదలకు మాత్రం ఇండ్లు ఎందుకు ఇవ్వలే? నీ కుటుంబంలోని అందరికీ కొలువులిచ్చినవ్? మరి తెలంగాణలోని నిరుద్యోగులు ఏం పాపం చేశారు? ఇంటికొక ఉద్యోగమైనా ఎందుకివ్వలే? కనీసం నిరుద్యోగ భ్రుతి ఇస్తానని ఎందుకివ్వలే? ఇదే విషయంపై ప్రశిస్తూ మీకోసం నేను కొట్లాడితే 74 కేసులు పెట్టి జైలుకు పంపారు? బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరిదీ భూకబ్జాల భాగోతం? నాది పోరాటాల చరిత్ర.. ఎటువైపు ఉంటారో ఆలోచించి ఓటేయాలని కోరుతున్నానని అన్నారు.గంగుల కమలాకర్ మాటలను చూస్తే నాకు నవ్వొస్తుంది. కమలాకర్ కేఏ పాల్ తమ్ముడు. జోకర్ లెక్క మాట్లాడుతున్నడు? ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. నేను అవినీతిపరుడినట.. టిక్కెట్ ను రూ.20 కోట్లకు అమ్ముకున్నానట? ఆస్తులు సంపాదించానట.. డబ్బు సంచులున్నయట. గంగులకు నేను సవాల్ చేసిన.. నాపేరు మీదు, బినామీ పేరుమీద ఉన్న ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ తీసుకురా? అవన్నీ కరీంనగర్ ప్రజలకు రాసిస్తా?. నీ పేరు, నీ కుటుంబ సభ్యుల, బినామీల పేరిట ఉన్న డాక్యుమెంట్లన్నీ తీసుకొస్తా? ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా అని అన్నారు. కేటీఆర్ కు కండ కావరం తలకెక్కింది. నిరుద్యోగులు ఉద్యోగాలెందుకివ్వడం లేదని నిరసన తెలిపితే? తప్పు చేశానని చెంపలేసుకోవాల్సిన కేటీఆర్ చెత్త నాకొడుకుల్లారా? సన్నాసుల్లారా.. అంటూ బూతులు తిడుతున్నాడు.. తండ్రీ కొడుకులకు అహంకారం ఎక్కువైంది. తెలంగాణలోని యువకులంతా వాళ్లకు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అయన అన్నారు.

# కాంగ్రెస్ అంటే సంక్షోభం బీఆర్ఎస్ అంటే సంక్షేమం

**ధరణి తీసేస్తే మళ్లీ దళారులదే రాజ్యం**
**నాడు ఎట్లున్న తెలంగాణ ఇప్పుడెట్లయింది**
**ప్రజలు ఆలోచించి ఓటేయాలి...**
**లేదంటే అరిగోస పడాల్సివస్తది**
**ఎన్నికల ప్రచారంలో మంత్రి గంగుల కమలాకర్**





తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ రాకముందు కరీంనగర్‌లో రోడ్లు ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉన్నాయో గమనించాలని అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 56,59,60 డివిజన్ లలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ పదేళ్లలో కరీంనగర్ రూపురేఖలు మార్చి గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ పాలనలో వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నగరంలోని అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఈద్గాల కోసం స్థలాలు కేటాయించినట్లు చెప్పారు. హిందువుల కోసం టీటీడీ టెంపుల్, క్రైస్తవుల కోసం ప్రార్ధన మందిరాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని మతాల ప్రజలు కలిసి జీవించే విధంగా కరీంనగర్‌ను కాపాడుతామన్నారు. పదేళ్లలో ఎక్కడ మతఘర్షణలకు తావు లేకుండా శాంత్రి భద్రతలకు విఘాతం కలుగకుండా పని చేశామన్నారు..నగరంలో కొనసాగుతున్న ఈ అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే కేసీఆర్‌ను గెలిపించు కోవాలని అన్నారు... బీజేపీ రాష్ట్రంలో ఎక్కడా గెలిచేది లేదన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేసి వృథా చేసుకోవద్దని సూచించారు. అసమర్థ ఎంపీ ఉండడం వల్ల కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేకపోయారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ ఒకటేనని విమర్శించారు...కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కుట్రలను తిప్పి కొట్టే విధంగా మైనార్టీలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నగరంలో ప్రశాంత వాతావరణం ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..దేశంలో ఎక్కడాలేని విధంగా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఫ్రీ కరెంట్, మిషన్ కాకతీయ , రైతుబీమా తదితర పథకాలు అమలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందే మాధవి మహేష్ వాల రమణా రావు, మాజీ కార్పొరేటర్ సదానంద చారి నాయకులు వంగర రవీందర్, కర్ర సూర్య శేఖర్ తదితరులు ఉన్నారు





# నిర్మల ప్రచారంతో మళ్లీ రచ్చ



తెలంగాణ వీణ : హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతల పర్యటనలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. ఈ తరుణంలో బీజేపీ నేతల చేస్తోన్న వ్యాఖ్యలు బీఆర్ఎస్ నెత్తిమీద పాలు పోసేలా ఉన్నాయా.. ఎన్నికల ప్రచారంలో బీజేపీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ను కార్నర్ చేస్తోందా.. కారు సాఫీగా సాగేందుకు సరి కొత్త వ్యూహం తెలంగాణలో అమలవుతుందా..నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు ఈ ఎన్నికల యుద్ధంలో ఓ కొత్త ఆయుధాన్ని ఇచ్చినట్లైంది. మొన్నటి వరకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య కరెంట్ వార్ జరుగుతోంది. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే చాలు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారంటూ బీఆర్ఎస్ నేతలు ప్రతీ ఎన్నికల సభలో ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ కు అధికారం వస్తే తెలంగాణలో రైతులకు విద్యుత్ కోతలేనని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, ఆ పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు, కవితలు ప్రచారం చేస్తున్నారు. రైతులే లక్ష్యంగా గులాబీ నేతలు ప్రతీ చోట ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారు. దీన్ని తిప్పికొడుతూ రేవంత్ రెడ్డి 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో నిరూపించండి అంటూ ప్రతి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చత్తీస్ ఘడ్ నుండి విద్యుత్ కొనుగోలు చేయడమే కాకుండా యూనిట్ విద్యుత్ ను అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. అసలు ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పథకం అంటూ చెప్పుకొస్తున్నారు. ఇలా రెండు పార్టీల మధ్య ఉచిత విద్యుత్ అంశం పై వాదోపవాదాలు సాగుతుండగా మధ్యలో బీజేపీ ఈ వాగ్వాదంలోకి ఎంటరయింది. బీజేపీ అభ్యర్థుల ప్రచారం కోసం తెలంగాణకు వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బావులకాడ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టనందుకే అదనపు రుణాలు ఇవ్వలేదని ఇతర రాష్ట్రాలు మోటార్లకు మీటర్లు పెట్టినందుకే తెలంగాణా కన్నా ఎక్కువ రుణ మొత్తం ఇవ్వడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు. గతంలో ఇదే అంశాన్ని సీఎం కేసీఆర్ ప్రస్తావిస్తూ.. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, 25 వేల కోట్ల రూపాయల రుణాలు మీటర్లు పెట్టలేదన్న కారణంతో ఇవ్వకుండా తొక్కిపట్టిందని చెప్పుకుంటూ వచ్చారు. నిన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతల వాదన నిజమేనని స్టాంప్ వేసినట్లయింది. నిర్మాలా సీతారామన్ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటల్లోనే మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సహా గులాబీ నేతలంతా ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఉచిత విద్యుత్ ఛాంపియన్ గులాబీ పార్టీయేనని, ఏ మాత్రం కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తే రైతులకు ఆత్మహత్యాసదృశ్యమవుతుందని ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి దాకా విద్యుత్ అంశం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా ఉంటే, ఇప్పుడు అది బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ గా మారింది. అయితే ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు మద్దతు పలికేందుకు వ్యూహాత్మకంగా బీజేపీ చేసినట్లు హస్తం నేతలు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల మనసులు తమ నుండి మళ్లించి, సెంటిమెంట్ రగిల్చి కారు పార్టీకి మేలు చేసేందుకే అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కేవలం కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ దాడులు ఇందులో భాగమేనని తమ పార్టీ అభ్యర్థులను మానసికంగా, ఆర్థికంగా దిగ్బంధించే వ్యూహంతో బీజేపీ కదులుతూ..బీఆర్ఎస్ కు మార్గనిర్దేశనం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు నైతిక మద్దతు ఇచ్చేలా ఉన్నాయని, ఇది కారు స్పీడుకు దోహదం చేస్తాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇదంతా ఎన్నికల యుద్ధంలో ఓటర్లను ప్రభావితం చేసే మైండ్ గేమన్నది మాత్రం సుస్పష్టం

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Re- sponsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written